


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 23-08-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 299 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రైతులకు, నిరుద్యోగులకు

# చేయూత కల్పించాలి

### ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ వీ సుబ్రహ్మణ్యం



కృష్ణా : రైతులకు, నిరుద్యోగులకు చేయూత కల్పించి వారిని ఆదుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ వీ సుబ్రహ్మణ్యం సూచించారు. పదమూడు జిల్లాల బ్యాంకు ఉన్నతాధికారులతో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం గురువారం విజయవాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2022 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు రావడానికి ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఎకానమీని పెంచడానికి బ్యాంకర్లందరు ఒక ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితులకన్నా బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగు పరచడానికి కొత్త పద్దతులను రూపొందించాలని పేర్కొన్నారు. ఆర్దికంగా ఎదుగుతున్నప్పుడు నష్టపోకపండా ఏవిధంగా చర్యలు తీసుకోవాలనే దానిపై బ్యాంకర్లు దృష్టిపెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతుల రుణాల విషయంలో ఏవిధంగా సహాయం చేయగలుగుతామో బ్యాంకర్లకు వివరించినట్లు వెల్లడించారు.

### ఐఎన్ఎక్స్ కేసులో నిగ్గుతేల్చేందుకే చిదంబరాన్ని

# కోర్టులో ప్రవేశపెట్టాం

- సీబీఐ అధికారులు .. పటిష్ట భద్రత నడుమ కోర్టుకు తరలింపు
- అరెస్టు చేసిన 24 గంటలలోపే హాజరుపరిచారు
- రాజకీయ కక్ష సాధింపు చర్యే - చిదంబరం తరఫు న్యాయవాది



దిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా కేసులో అరెస్టయిన కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరాన్ని సీబీఐ అధికారులు దిల్లీలోని రౌస్ అవెన్యూలో ఉన్న సీబీఐ ప్రత్యేక కోర్టుకు తీసుకొచ్చారు. పటిష్ట భద్రత నడుమ ఆయన్ను తీసుకెళ్లి కోర్టులో ప్రవేశపెట్టారు. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. చిదంబరం రిమాండ్ ప్రతిని తుషార్ మెహతా న్యాయమూర్తికి అందజేశారు. అరెస్ట్ చేసిన 24 గంటల్లోపు కోర్టులో హాజరుపరిచినట్లు సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. 2 గంటల్లో హాజరు కావాలని సీబీఐ నోటీసులు ఇస్తే చిదంబరం నుంచి స్పందన రాలేదని న్యాయమూర్తికి తెలిపారు. దీంతో పాటు ఈ అంశంలో తరువాయి 2లో..

## కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటన

- మద్యం దుకాణాల సంఖ్య 3,500కు పరిమితం
- ఏపీ స్టేట్ బెవరేజెస్ ద్వారా అమ్మకాలు
- సీసీ కెమెరాల ఏర్పాటు

అమరావతి: ఏపీ ప్రభుత్వం నూతన ఎక్సైజ్ విధానాన్ని ప్రకటించింది. 2019-20 ఏడాదికి దీన్ని తీసుకొచ్చింది. మద్యం దుకాణాల ఏర్పాటు నిబంధనలతో సవివరంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాదికి రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల సంఖ్యను 3,500కు తరువాయి 2లో..



### పోలవరం నిర్ణయంపై

# జాప్యం వద్దు

### — ఎంపీ సుజనాచౌదరి —

దిల్లీ: పోలవరంపై వెంటనే నిర్ణయం తీసుకోవలసిందిగా కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కలిసిన ఎంపీ సుజనాచౌదరి వెల్లడించారు.గురువారం జలశక్తి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా యంపీ సుజనా చౌదరి మాట్లాడుతూ పోలవరం భవిష్యత్తుపై ప్రజల్లో గందరగోళం నెలకొందని ఆయనతో పేర్కొన్నారు తరువాయి 2లో..



## ఆటో మొబైల్ పరిశ్రమకు భారీ ఊరట

- వినియోగంలోనికి ఎలక్ట్రికల్ వాహనాలు
- పెట్రోల్, డీజిల్ ఇంజన్లను ఇప్పట్లో నిషేధించం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : దేశీయ ఆటో పరిశ్రమకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శుభవార్త చెప్పారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్పిడికి ఎలాంటి గడువు లేదని తేల్చి చెప్పారు. ఇ-వాహనాల పరివర్తన సహజంగా జరుగుతుందని స్పష్టం చేశారు. దాదాపు ఏడాది కాలంగా మందగమనంలో విలవిల్లాడుతూ, విక్రయాలు 19ఏళ్ల గరిష్ఠానికి పడిపోయిన నేపథ్యంలో ఆటోమొబైల్ పరిశ్రమ వర్గాలుకు తరువాయి 2లో..

## జన్మత: పౌరసత్వం రద్దు!

### ట్రంప్ సంచలన నిర్ణయం!

వాష్టింగన్: సంచలన నిర్ణయాలు తీసుకోవడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడూ ముందుంటారు. అమెరికా ఉద్యోగాలు అమెరికన్‌లకే నినాదంతో వలసదారుల పట్ల కఠిన నిర్ణయాలను అమలు చేసిన ట్రంప్ సర్కారు మరో సంచలన నిర్ణయం తీసుకునే దిశగా కదులుతోంది. జన్మత: పౌరసత్వం (బర్త్‌రైట్ సిటిజన్ షిప్) రద్దు చేసే విషయం గురించి తాము తీవ్రంగా ఆలోచిస్తున్నామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు.

2016లో అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా తన ప్రచారాస్త్రాల్లో దీన్ని కూడా వాడుకున్నారు ట్రంప్. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు గత ఏడాది తరువాయి 2లో..






పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, నేవీ, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.

## ఈ-కేవైసీతో తప్పని తిప్పలు

### ఆధార్ కేంద్రాల వద్ద జనం బారులు



అమరావతి: ఈ-కేవైసీ విధానంతో ప్రజలకు పాట్లు తప్పడం లేదు. నకిలీ రేషన్ కార్డులను ఏరివేసి.. అర్హత కలిగిన వారికే అత్యవసర సరకులు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం బాగానే ఉన్నా.. కావాల్సినన్ని కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రధానంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరిస్థితులు కొనసాగుతున్నా.. తరువాయి 2లో..



# ఘనంగా మరిడమ్మ అమ్మవారి పండుగ

## అమ్మవారికి వెండి కిరీటం, హారం బహుకరణ



నాతవరం : నాతవరం గ్రామంలో గురువారం శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తులు సందడి కనిపించింది. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకొని పసుపు, కుంకుమ చీర సమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా పండుగను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుమరపు బాబురావు, వెంకటలక్ష్మి దంపతులు అమ్మవారికి వెండి కిరీటం సమర్పించారు.

అలాగే గ్రంధి వెంకటేశ్వరరావు అమ్మవారికి ముత్యాలహారం బహుకరించారు.

# భీమిలి గ్రంధాలయాధికారిగా శంకర్రావు



భీమునిపట్నం: భీమిలి శాఖ గ్రంధాలయాధికారిగా వి.వి.జి.యస్ శంకర్రావు నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన అప్పారావు బదిలీ పై మల్కాపురం లైబ్రేరియన్ కి వెళ్ళగా ఆయన స్థానంలో శంకర్రావు ఇక్కడికి వచ్చారు. ఈయన జిల్లా గ్రంధాలయా సంస్థ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి బదిలీ పై భీమిలి వచ్చారు.

# ఏపిఎన్జీవో కోటవురట్ల యూనిట్ అధ్యక్షుడిగా రమణబాబు

మాకవరపాలెం : ఏపి ఎన్జీవో కోటవురట్ల యూనిట్ అధ్యక్షుడిగా జివి.రమణబాబు నియామకమయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా కొనసాగిన బిజెవి ప్రసాద్ పదోన్నతిపై వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల్లో రమణబాబును అధ్యక్షుడిగా, కార్యదర్శిగా ఎన్.మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనిట్ పరిధిలో ఉన్న కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం మండలాల్లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



# ఐఎన్ఎక్స్ కేసులో నిగ్గుతేల్చేందుకే చిదంబరాన్ని కోర్టులో ప్రవేశపెట్టాం

దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను చూపించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఛార్జ్‌షీట్ దాఖలు చేయలేదని తుషార్ మెహతా న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసు వ్యవహారంలో నిజానిజాలను నిగ్గు తేల్చేందుకు ఐదు రోజుల పాటు చిదంబరాన్ని సీబీఐ కస్టడీకి ఇవ్వాలని ఆయన కోరారు. దాంతో తుషార్‌మెహతా వాదనలు పూర్తి చేశారు.

రాజకీయ కారణాలతోనే..: కపిల్ సిబల్

చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఆర్థిక మంత్రిగా ఫారెన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎఫ్ఐపీబీ)కు సంబంధించిన విషయంలో చిదంబరం ఒక్కరే నిర్ణయం తీసుకోలేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. బోర్డులో ఆర్థిక మంత్రితో పాటు ఆరుగురు కార్యదర్శులు సభ్యులుగా ఉన్నారని.. ఆ బోర్డు అప్పుడు సంయుక్తంగా నిర్ణయం తీసుకుందని చెప్పారు.

ఆనాడు బోర్డులో సభ్యుడిగా ఉన్న ఒకరు ఆర్బీఐ గవర్నర్‌గా.. మిగిలిన వాళ్లు ఉన్నత స్థానాల్లోకి వెళ్లారని న్యాయస్థానానికి వివరించారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా కేవలం రాజకీయ కారణాలతోనే చిదంబరంను ఈ కేసులో ప్రశ్నిస్తున్నారని కపిల్ సిబల్ కోర్టుకు విన్నవించారు.

నేను కూర్చోను..

సంప్రదాయాల ప్రకారమే నడుచుకుంటా!

అంతకుముందు కోర్టు హాల్లో నిలబడి ఉన్న చిదంబరాన్ని కుర్చీలో కూర్చోవాలని తుషార్‌మెహతా సూచించగా.. ఆయన సున్నితంగా తిరస్కరించారు.

కోర్టు సంప్రదాయాల ప్రకారమే తాను నడుచుకుంటానని ఈ సందర్భంగా చిదంబరం వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కోర్టులో ప్రవేశపెట్టడానికి ముందు చిదంబరాన్ని సీబీఐ మూడు గంటలపాటు ప్రశ్నించింది. సీబీఐ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన ముక్తసరిగా సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. చిదంబరంను కోర్టుకు తీసుకొచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కపిల్ సిబాల్, అభిషేక్ మను సింఘ్వి, చిదంబరం సతీమణి నళినీ చిదంబరం, కుమారుడు కార్తీ కూడా అక్కడికి వచ్చారు.

# నేటి నుంచి శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవ వేడుకలు

భీమునిపట్నం: శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవ వేడుకలు ఈనెల 23 అనగా గురువారం నుంచి 26 వరకు స్థానిక శివాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వంశ పారంపర్య ప్రధాన అర్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు తెలిపారు. 23వతేదీ ఉదయం 6గంటలకు విశ్వక్సేనారాధన,6.30.కు పంచామృతాభిషేకం,సాయంత్రం 6గంటలకు బాలగోపాలుడికి పంచామృతాభిషేకం, అదే విధంగా 7గంటలకు స్వర్గీయ బొండా కృష్ణాజీ కుమారులచే వార్షిక పూజ అనంతరం ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు చెప్పారు. 26వతేదీ సాయంత్రం 6గంటలకు చల్ల ఉట్టెల సంబరం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలనీ ఆయన కోరారు.

# 400 మందికి రుణ అర్హత కార్డులు మంజూరు

గొలుగొండ : మండలంలోని కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు మంజూరు చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 400 మందికి పైగా కార్డులు మంజూరు చేశామన్నారు. మిగతా వారు దరఖాస్తు చేసుకుంటే మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# పోలవరం నిర్ణయంపై జాప్యం వద్దు

పేర్కొన్నారు. పోలవరం రివర్స్‌టెండరింగ్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రాజెక్టుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేంద్రమంత్రిని సుజనా కోరారు. పోలవరం జలవిద్యుత్తు ప్రాజెక్టులో నవయుగ సంస్థ టెండర్లను రద్దు చేస్తూ ఏపీజెన్‌కో జారీ చేసిన ప్రిక్లోజర్ ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

టెండర్ ప్రక్రియపై ముందుకు వెళ్లొద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఒప్పందాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేయాలన్న నవయుగ సంస్థ పిటిషన్‌పై హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో గజేంద్రసింగ్ షెకావత్‌తో సుజనా భేటీ అయ్యారు.

# పంట కాలువకు వంద క్యూసెక్కులు నీరు విడుదల

## - శారదమ్మకు హారతి పట్టి నీరు విడుదల చేసిన ప్రభుత్వ విప్



దేవరాపల్లి : ఖరీఫ్ సీజన్ను ద ృష్టిలో పెట్టుకొని రైతులకు వరి నాట్లు వేసుకునేందుకు నీరు ఇవ్వాలని ప్రభుత్వ విప్ మాడుగుల నియోజక వర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు జిల్లా కలెక్టర్ కు విషయం తెలపడంతో వెంటనే రైతులకు వరినాట్లు వేసుకునేందుకు నీరు ఇవ్వాలని చెప్పడంతో గురువారం ప్రభుత్వ విప్ శారదమ్మకు హారతి పట్టి పంట కాలువకు వంద కూసెక్కుల నీటిని విడుదల చేసారు. ఈ విడుదల చేసిన నీటిని రైతు సోదరులు సక్రమంగా వినియోగించుకుని వరినాట్లు వేసుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఇరిగేషన్ ఈఈ మల్లికార్జునరావు, డిఈఈ బి.మాధవి మాట్లాడుతూ, పంట కాలువకు వంద క్యూసెక్కులు అలాగే విశాఖ నగర పాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్లు యాభై కూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ నీటిని రైతు సోదరులంతా తమ వరి నాట్లు వేసుకుని మిగిలిన నీటిని వృథా చేయకుండా చెరువులులో నింపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయ కులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు ,రైవాడ జలాశయం నీటి సంఘం అధ్యక్షుడు బొడ్డు తాతయ్యబాబు, వరదారెడ్డి సన్యాసిరావు, అవగడ్డ రామ్మూర్తి నాయుడు, చల్లా తాత య్యలు, ఇరిగేషన్ ఎఇ సత్యం నాయుడు, తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి



అచ్యుతాపురం : ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను నివారించాలని ఎస్ఐ జి.లక్ష్మణరావు అన్నారు. గురువారం స్థానిక పోలీసులు మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో ప్లకార్డ్స్ పట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాహనచోదకులకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# ఈ-కేవైసీతో తప్పని తిప్పలు

యంత్రాంగం సరైన సదుపాయాలు కల్పించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. జిల్లాలోని మీసేవా కేంద్రాల్లో ఈ తరహా సేవలు నిలిపివేశారు. కొన్ని బ్యాంకులతో పాటు, తపాలా కార్యాలయాల్లో అవకాశం కల్పించారు.

కావాల్సినన్ని కేంద్రాలు లేకపోవడంతో ఆధార్ నమోదుతోపాటు నవీకరణ కోసం ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. అర్ధరాత్రి నుంచే ఈ ప్రక్రియకోసం జనాలు బారులు తీరుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలతోపాటు రేషన్ సరకులకు ఈ కేవైసీ తప్పని సరికావడంతో జనాలు నమోదు కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు.

# ఆటో మొబైల్ పరిశ్రమకు భారీ ఊరట

గడ్కరీ ప్రకటన భారీ ఊరటనివ్వనుంది. 2023 నుంచి 150 సీసీ లోపు ద్విచక్రవాహనాలు, 2025 నాటికి త్రిచక్ర వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలుగా పూర్తిగా మారాలని ప్రభుత్వ థింక్-ట్యాంక్ నీతి ఆయోగ్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ అంశంపై స్పందించాల్సిందిగా కేంద్రమంత్రిని కోరినపుడు ఈ వ్యాఖ్యలు చేశారు. పెట్రోల్, డీజిల్ వాహనాలను ఈ గడువులోగా నిషేధించాలనే గడువు లేదని, అలాంటిదేమైనా వుంటే సంబంధిత వర్గాలను సంప్రదించిన తరువాతే నిర్ణయం తీసుకుంటామన్నారు.

అయితే ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహానికి మాత్రం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తున్నాయి. పరివర్తన సహజ ప్రక్రియగా జరుగుతుందన్నారు. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రయత్నంలో ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ఇంజన్లను నిషేధించదని లోక్‌సభ సమావేశాల్లో కూడా గడ్కరీ ఆటోమొబైల్ పరిశ్రమకు హామీ ఇచ్చిన సంగతి గమనార్హం.

ఈవీ వాహనాల పరివర్తన గడువుపై ఆటోమొబైల్ మేజర్స్ టీవీఎస్ మోటార్ బజాజ్ ఆటో కూడా ఇలాంటి ఆకస్మికంగా ఈ మార్పును సాధించలేమని టీవీఎస్ మోటార్ చైర్మన్ వేణు శ్రీనివాసన్ ఇంతకుముందే వెల్లడించారు. ఈ విషయంలో దేశం, ప్రపంచ ఆటోమొబైల్ పరిశ్రమ రెండూ చాలా దూరంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఫలితంగా 4 మిలియన్ల ఉద్యోగాలను కల్పిస్తున్న ఆటోమొబైల్ పరిశ్రమ దెబ్బతింటుందని శ్రీనివాసన్ తెలిపారు.

కాగా గత కొన్ని నెలలుగా ఆటో పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. డిమాండ్ క్షీణించి తో ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధిలో మందగమనంలో ఉందని, గత కొన్ని నెలలుగా ఆటో కాంపోనెంట్స్ రంగంలో లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయని నివేదికలు వెలువడ్డాయి. అటు ఈ ధోరణి మరో మూడు నాలుగు నెలలు కొనసాగితే, 10లక్షలకు పైగా ఉద్యోగనష్టాలకు దారితీస్తుందని ఆటోమోటివ్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎసిఎంఎ) డైరెక్టర్ జనరల్ విన్నీ మెహతా వ్యాఖ్యానించారు.

సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ తయారీదారుల ప్రకారం, ఆటో పరిశ్రమ గత సంవత్సరంతో పోల్చితే 2019 లో అమ్మకాలలో 31శాతం తగ్గుదల నమోదైంది.

# గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ అధికారుల బృందం పర్యటన



భీమునిపట్నం : భీమిలి మండలం తిమ్మాపురంలో ఉన్న రొయ్యల హేచరీస్ లను గుజరాత్ రాష్ట్రప్రభుత్వం ముప్పయి మంది మత్స్యశాఖ అధికారుల బృందం గురువారం స్థానిక గోల్డెన్ హేచరీస్ ను సందర్శించి ఇక్కడ జరుగుతున్న రొయ్య పిల్లల ఉత్పత్తి పక్రియను పరిశీలించారు.తదుపరి తిమ్మాపురం మహిళా మత్స్యసహకార సంఘంనకు చెందిన మహిళా మత్స్యకారులను సంప్రదించి వారు చెపడుతున్న చేపలు ఎండబెట్టు విదానం మార్కెటింగ్ మత్స్యశాఖ ద్వారా వారికీ లబ్ది చేకూరుతున్న వివిద పదకాలను అడిగి తెలుసుకున్నారు. మత్స్యశాఖ అధికార కార్యలయంను అక్వాలను సందర్శించారు. మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిద సంక్షేమ పదకాలను కార్యక్రమాలను అదికార బ ృందానికి మత్స్యశాఖ అధికారిడాక్టర్ పి.శ్రీనివాసరావు వివరించారు.

ఈ బృంద పర్యటనకు డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి.శ్రీనివాస్ కేంద్ర సహకార నిర్వహణ సంస్థ తరుపున రాష్ట్ర మత్స్యశాఖ సహ కారంతో నిర్వహిస్తున్నారు.

స్థానిక అధ్యయనం అనంతరం ఈ నెల ఇరవై ఐదు తేదీ నుండి మూడు రోజులు పాటు రాష్ట్ర మత్స్య సాంకేతిక సంస్థ కాకినాడ వారి ఆధ్వర్యంలో మత్స్యశాఖకు చెందిన పథక ములు, కార్య క్రమాలు అధ్యయ నం నిమిత్తం కాకినాడ వెళ్తున్నట్టు వారు తెలిపారు.

# ఏఎస్పీని కలిసిన జనసేన నాయకులు



ఏఎస్పీని కలిసి పుష్పగుచ్చం ఇస్తున్న జనసేన నాయకులు

నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం ఏఎస్పీ వై.రిషాంత్‌రెడ్డిని కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లా డుతూ నియోజకవర్గంలో జరిగే శాంతిభద్రతలను పరిరక్షణకు కృషి చేస్తానని ఏఎస్పీ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడివాడ కృష్ణ, వూడి చక్రవర్తి, కొప్పాక కళ్యాణ్, గుడెపు తాతబాబు పాల్గొన్నారు.

# జన్మతః పౌరసత్వం రద్దు!

ప్రకటించడంతో ఈ అంశం ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. కాగా, తాజాగా ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ, అవును! జన్మతః పౌరసత్వం రద్దు చేసే విషయాన్ని తీవ్రంగా ఆలోచిస్తున్నాం. అది నిజంగా హాస్యాస్పదం. దేశాలు, సరిహద్దులు దాటి మా దేశంలో బిడ్డలను కంటున్నారు. దాంతో వారికి అమెరికా పౌరసత్వం వస్తోంది. ఈ విషయాన్ని మేము తీవ్రంగా పరిగణిస్తున్నాం అని ట్రంప్ పేర్కొన్నారు.

ట్రంప్ గెలిచిన దగ్గర నుంచి వలస విధానంలో మార్పుల కోసం ప్రయత్నిస్తున్నారు. అమెరికా కాంగ్రెస్ ఈ మార్పులపై పెద్దగా స్పందించకపోవటంతో ఆయన తన అధ్యక్ష విచక్షణాధికారం ఉపయోగించి కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా నిబంధనలను కఠినతరం చేయడం ప్రారంభించారు. కొన్ని విపరీత చర్యలకూ సిద్ధపడ్డారు. అందులో భాగమే జన్మతః పౌరసత్వ హక్కు చట్టంలో మార్పులకు ప్రయత్నం. పద్నాలుగో రాజ్యాంగ సవరణను అక్రమ వలసదారులు దుర్వినియోగపరుస్తున్నారనేది ట్రంప్ అభియోగం. గర్భిణీలను అక్రమంగా అమెరికా భూభాగంలోకి తరలించి అక్కడ ప్రసవం అయ్యేలా చేస్తున్నారని, వారికి పుట్టిన బిడ్డలు అమెరికా పౌరులవుతున్నారని, ఇప్పుడు అమలులో ఉన్న వలస విధానంతో వీరి తల్లిదండ్రులూ అమెరికా పౌరులవుతున్నారన్నది ట్రంప్ వాదన.

ఈ విధంగా జన్మతః పౌరసత్వ హక్కుతో అక్రమ వలసదారులు పెరిగిపోతున్నారని, చివరకు వలస ఓ హక్కుగా మారుతోందన్నది ఆయన అభియోగం. అందుకే 14వ రాజ్యాంగ సవరణ దుర్వినియోగం కాకుండా కొన్ని వివరణలతో కార్యనిర్వాహక ఉత్తర్వు ఇవ్వొచ్చని చెబుతున్నారు. ఇందుకు మద్దతుగా 1898 నాటి సుప్రీంకోర్టు తీర్పును ఉదహరిస్తున్నారు. అందులో అక్రమ వలసదారుల పిల్లల గురించి ప్రస్తావించలేదని, చట్టప్రకారం వచ్చిన వలసదారుల పిల్లల గురించే వివరణ ఇచ్చారని వాదిస్తున్నారు. సభల్లో ఈ అంశాన్ని చాలా ఏళ్ళ నుంచి కొంతమంది సెనేటర్లు, చట్టసభ సభ్యులు లేవనెత్తుతూనే ఉన్నారు. ప్రస్తుతం అధ్యక్షుడే ఈ వాదనను తెరపైకి తీసుకురావడంతో దీనికి ప్రాధాన్యత పెరిగింది.

# అబద్ధపు ప్రచారాలు మానుకుని ఫ్యాక్టరీ అభివృద్ధికి కలసి రండి

## గజపతినగరం విజయోత్సవ సభలో షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు



గజపతినగరంలో మాట్లాడుతున్న కార్మికయూనియన్ నాయకులు శరగడం రామునాయుడు

చోడవరం : చోడవరం షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాల ఎన్నికలలో గెలిచేందుకు పనికట్టుకుని మరీ కొందరు లేని పోని అబద్దపు ప్రచారాలు నిర్వహించి, డబ్బులతో గెలవాలని తాపత్రయం పడ్డారని, ఇప్పటికైనా వారి బుద్ధి మార్చుకుని ఫ్యాక్టరీ అభివృద్ధికి కలసి రావాలని షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ నాయకులుగా మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించిన శరగడం రాము నాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం తన స్వగ్రామంలో ముత్యమాంబ తల్లి అమ్మవారిని దర్శించిన అనంతరం జరిగిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు తెలుసుకుని ఫ్యాక్టరీ యాజమాన్యం దృష్టికి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వారి ద్వారా ప్రభుత్వానికి సమస్యలు తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించు కునేందుకు, కష్టాలలో ఉన్న కార్మికులకు కొండంత బరోసాగా ఉండేందుకే యూనియన్లు ఉన్నాయన్నారు. రెండు దఫాలుగా కార్మికులకు అందించిన సేవలను గుర్తించి మూడవసారి విజయం కట్టబెట్టారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క కార్మికునికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు నాయుడు, అధ్యక్షులు రాయిసూరిబాబు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటన

చేసింది. మద్యం దుకాణాల లైసెన్సులు ఈ ఏడాది అక్టోబర్ 1నుంచి వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఉండాలని ఆదేశాల్లో పేర్కొంది. ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు షాపుల ద్వారా మద్యం విక్రయించే హక్కు కల్పించింది. దీనికి అనుగుణంగా అక్టోబర్ 1 నుంచి దుకాణాలను నడపనుంది. జాతీయ రహదారులపై మద్యం దుకాణాల ఏర్పాటుకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పాటించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రతి మద్యం దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించింది.

# 39వ వార్డులో జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఆకస్మిక పర్యటన

- పారిశుద్ధ్య పనుల్లో అసంతృప్తి
- విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు
- జోన్ -4 కమిషనర్ సింహచలం



కంచరపాలెం: జీవీఎంసీ 39వ వార్డు పరిధి మాధవధార పరిసర ప్రాంతల్లో జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ సింహచలం బుధవారం ఉదయం ఆకస్మిక పర్యటన చేపట్టారు . ఈమేరకు వార్డు పరిధి లో పర్యటించిన ఆయన పారిశుధ్య పనుల్లో అసంతృప్తి వ్యక్తం చేసారు . విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పని వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ చిట్టిబాబుకు హెచ్చరించారు . ఎప్పటికప్పుడు కొలనీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని అదేవిదంగా సమీప గెడ్డలు, కాలువలు శుభ్ర పరచే విదంగా చర్యలు చేపట్టాలని అదేశించారు . పారిశుద్య పనుల్లో పిర్యాదులు వస్తే సహించేది లేదని అన్నారు . పర్యటనలో బాగంగా తడి -పొడి వ్యర్థాలను వేరు చేసి పరిశుధ్య కార్మికులకు అందించాలని కోలని వాసులకు విజ్ఞ్యప్తి చేశారు .కార్యక్రమంలో ఎ .ఈ లు గణేష్ , గుప్తా , బిల్డింగ్ ఇనస్పెక్టర్ వెంకటేశ్వరావు , చైర్మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గున్నారు .

# 27వ వార్డులో పైప్‌లైన్ పునరుద్ధరణ పనులు



విశాఖ సిటీ: గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ 27వ వార్డు పరిధిలో గొల్లలపాలెం, శెట్టిబలిజ సంఘం ఏరియాలో దీర్ఘకాలంగా ఉన్న యుజిడి పైప్ లైన్ సమస్యపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించి జివిఎంసి అధికారుల దృష్టికి సమస్య తీవ్రతను వివరించి పరిష్కార దిశగా కృషి చేశారు. ఈ సందర్భంగా పైప్ లైన్ పునరుద్ధరణ చేయిస్తున్న వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, స్థానికులు లక్ష్మి, కొస్టు శ్రీనివాస్, చంటి, వెంకటరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలలో ఉపకరణాల మన్నికకు కండిషన్‌మానిటరింగ్

### గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఎమ్ఆర్ఎస్

సాగర్‌నగర్: పరిశ్రమలలో ఆకస్మికంగా వివిధ యంత్రాలలో తలెఎత్తే సమస్యలను పరిష్కరించాలంటే వాటిని కండిషన్ మానిటరింగ్ పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్.సత్యనారాయణ పేర్కొన్నారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మనుషులకు ఆరోగ్య సమస్యల మాదిరిగానే యంత్రాలకు కాలగమనంలో సామర్థ్యం తగ్గడం, విడిభాగాలలో సమస్యలు , పనితీరులో మార్పు వస్తుందన్నారు. కండిషన్ మానిటరింగ్ ద్వారా పరిశ్రమలలో యంత్రాల సమస్యలను నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భారత నౌకాదళ విశ్రాంతి అధికారి కమాండర్ రవికుమార్ మాట్లాడుతూ కండీషన్ మానిటరింగ్ ద్వారా మోటర్లను ఏసమస్య లేకుండా వినియోగించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ నిపుణులు బి.టి.వి.జగదీష్, ఎస్.అహ్మద్ మొహయుద్దీన్, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పారిశ్రామిక యంత్రాలకు సంబంధించిన సాంకేతిక సమస్యలను ఎలా నివారించవచ్చో వివరించారు.

# అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న డీసీసీబి చైర్మన్ యు.సుకుమార వర్మ (తేజ)



అచ్యుతాపురం : మండలంలో మల్లవరం గ్రామంలో గురువారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ ) స్వామిని దర్శించుకున్నారు .స్వామిని దర్శించుకున్నవారిలో ఎస్ ఐ లక్ష్మణ రావు , పిన్నంరాజు వాసు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మారిశెట్టి సూర్యనారాయణ, నర్మాల కుమార్ ,ద్వారపురెడ్డి బాబ్జి ,పోలవరపు పారునాయుడు, రవీంద్రరాజు తదితరులు పాల్గొన్నారు


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Total No of Tenders :2 — Date:22.08.2019

| S. No | Tender Notice No. | No of Works | Estimate Cost | Download Starting Date | Download Ending Date | Last Date of Submission | Date of Tender Opening | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Eproc TN No 15/2019-20/ CE-II(WS)/DD-III, Dt:22.08.2019 | 2 Nos | Rs.5.98 Lakhs | 23.08.19 @ 3.00 PM | 06.09.19 @ 3.00 PM | 06.09.19 @ 4.00 PM | 06.09.19 @ 4.01 PM | [illegible] |
| 2 | Eproc TN No 12/2019-20/EE-III/ DB/ Dt:22.08.2019 | 1 No | Rs.5,95,990/- | 22.08.19 @ 3.00 PM | 05.09.19 @ 3.00 PM | 05.09.19 @ 3.30 PM | 05.09.19 @ 4.00 PM | 7729995948 |

Note: For any other details required in respect of above Tender Notice please contact concerned Phone No before applying for tender schedules and visit www.apeprocurement.gov.in

For COMMISSIONER


# రూ.11.50 లక్షలతో గ్రీన్ బెల్ట్‌లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

### జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: తాటిచెట్లపాలెం - ఎన్.ఏ.డి వరకు 616 మీటర్లలో గ్రీన్‌బెల్టు వెంబడి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా గురువారం పర్యటించి పలుసూచనలు చేశారు. రూ.11.50 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్నట్లు యస్.ఇ రాజారావు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగకరంగా, స్థానికుల విజ్ఞప్తి మేరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు వాకింగ్ ట్రాక్‌ను వినియోగించుకోవాలని కోరారు. పర్యటనలో జోనల్ కమిషనర్ సింహాచలం, యస్.ఇ రాజరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.రాజేష్, జోనల్ సిబ్బంది పాల్గోన్నారు.

# రైల్వే కృష్ణ సేవలు ప్రశంసనీయం

### డా॥ బి.ఎం.నాయుడు



విశాఖ సిటీః ప్రముఖ సంఘ సేవకులు భీమశెట్టి కృష్ణారావు (రైల్వే కృష్ణ) చేసిన సేవలు ప్రశంసనీయమని హెల్ప్ టు హెల్ప్ ఫౌండేషన్ (లండన్) వ్యవస్థాపకులు డా॥ బి.ఎం.నాయుడు అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు రైల్వే కృష్ణ 91వ జన్మదిన వేడుకలు యాక్మీ స్వచ్ఛంద సేవా, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం లాసన్స్‌బే కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ బి.ఎం.నాయుడు మాట్లాడుతూ క్రీడా సాంస్కృతిక రంగాలకు ఎనలేని సేవలందించారన్నారు. పూర్వ తహశీల్దార్ దాడి సత్యనారాయణ రంగస్థల నటుడిగా, నిర్వాహకుడిగా, రైల్వే ఉద్యోగిగా క్రీడాకారునిగా, గొప్ప సామాజిక కార్యకర్తగా అలుపెరగని సేవలందించిన రైల్వే క్రిష్ణను ఈ తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వికసం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, యాక్మి అధ్యక్షులు పి.ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొని రైల్వే క్రిష్ణ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రైల్వే క్రిష్ణ, వారి సతీమణి వరలక్ష్మిలను ఆత్మీయులు ఘనంగా సత్కరించారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

### 108 కేజీలు గంజాయి స్వాధీనం

### ఎయిర్ పోర్ట్ జోన్ సి.ఐ జి.మురళి



విశాఖ క్రైం: ఒక ఇంట్లో అద్దెకు వుంటూ ఇతర ప్రాంతలనుండి గంజాయి సేకరిస్తూ గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఎయిర్ పోర్ట్ జోన్ సంయుక్తంగా దాడి చేసి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు . ఈమేరకు ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఉదయం విలేకర్ల సమవేశంలో సి .ఐ జి.మురళి వివరాలు వెల్లడించారు. జి .మడుగులకు చెందిన వీర రామ్ ప్రసాద్ అనే వ్యక్తి కొంతకాలంగా బుచ్చిరాజుపాలెం రెడ్డి వీధిలో నివాసముంటున్నాడు . బుధవారం ఏజెన్సీ ప్రాంతం నుంచి గుర్తు తెలియని వ్యక్తులు రామ్ ప్రసాద్‌కు మూడు బస్తాల్లో తీసుకు వచ్చిన గంజాయి ప్యాకెట్లను ఇచ్చి పరారయ్యారు . అప్పటికే సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాటువేసి రామ్ ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు . కాగా, నిందితుడు గతంలో పాడేరు, జి .మాడుగుల ప్రాంతల్లో పార మెడికల్స్‌లో విదులు నిర్వహించేవాడని అక్కడ కొంతమంది గంజాయి తరలిస్తున్న వ్యక్తులతో పరిచయం ఏర్పడటంతో ఏజెన్సీ ప్రాంతలనుండి గంజాయి తెప్పిస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని అన్నారు.

ఇదిలావుండగా నిందితునివద్ద నుండి 108 కేజీల గంజాయి, ఆరు వేల నగదుతో పాటుగా ఒక సెల్ ఫోన్ స్వాదీనం చేసుకున్నామని, ముద్దాయిని తహాశీల్దార్ వద్ద హాజరు పరచి రిమాండ్‌కు తరలిస్తామని ఎయిర్ పోర్ట్ జోన్ సి.ఐ జి.మురళి తెలియజేశారు . ఈ సమావేశంలో ఎయిర్ పోర్ట్ జోన్ ఎస్.ఐ.లు విజయ్, సునీతా సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని వినతి

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణానికి పూర్తి స్థాయిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని విశాఖ ఆర్టీసి ఆర్ఎంకు పట్టణానికి చెందిన పట్నాల రమణ వినతిపత్రం అందజేశారు. యలమంచిలి బస్టాండ్‌లోకి ప్యాసింజర్లు, మెట్రో బస్సులు తప్ప దూర ప్రాంతం ఎక్స్‌ప్రెస్ బస్సులు రావడం లేదన్నారు. దీని వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు.

బస్సులు పునరుద్దరించాలని ఈ సందర్భంగా కోరారు.

# ఇంటింటి నుండి చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహించండి

### జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన

విశాఖపట్నం: ఇంటింటి నుండి చెత్త సేకరణను సమర్ధవంతంగా నిర్వహించాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా నాలుగవ జోన్‌లోని తాటిచెట్లపాలెం - ఎన్.ఏ.డి రోడ్లలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా తడి-పొడి చెత్త విభజన, సేకరణను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. వాహనాలతో చెత్త సేకరణను క్రమబద్దీకరించాలని నగరం స్వచ్ఛ విశాఖగా రూపొందించేలా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఏ.యం.ఓ.హెచ్ డా.రాజేష్, జోనల్ కమిషనర్ సింహాచలంలు జోన్‌లో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాల గురించి వివరించారు.

### సంక్షేమ హాస్టల్స్ మరియు విద్యారంగ

# సమస్యల పరిష్కారానికై మహా ధర్నా

### భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)



విశాఖ సిటీః భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గ్రేటర్ విశాఖ కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చెయ్యాలని, సంక్షేమ హాస్టల్స్‌లో సన్న బియ్యం మరియు సురక్షితమైన మంచినీరు అందించాలని, సొంత భవనాలు నిర్మించాలని మరియు విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఛలో కలెక్టరేట్స్‌లో భాగంగా జీవిఎంసి వద్ద 1200మంది విద్యార్థులతో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఎల్‌జె నాయుడు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులకు అనేక హామీలిచ్చి మమ్మల్ని రోడ్డున పడేశారని విమర్శించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ వారి భవిష్యత్తును అంధకారబంధురం చేశారన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేసి విద్యార్థుల కడుపుకొట్టారని, ఫీజు రీయంబర్స్‌మెంట్, 6 నెలలనుంచి స్కాలర్‌షిప్పులు సైతం ఇవ్వకుండా నిలుపుదల చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన నిరంకుశ విధానాలను చేపట్టే ఈ ప్రభుత్వం కూడా దిగజారిపోయిందన్నారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో నగరంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎల్‌జె నాయుడు, నగర ఉపాధ్యక్షుడు కె. ప్రభుదాసు, బి. కుసుమా, వై ఎల్లాజీ, రాకేష్, వెంకటేశ్వర్లు, హైమా, దివ్య, కిషోర్, కార్తీక్, కామేషు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వాల్తేరు రైల్వే డివిజన్‌ను ప్రకటించాలి

- ఆగస్టు 26న రైల్వే మంత్రికి నిరసన
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు



విశాఖ సిటీః వాల్తేర్ రైల్వే డివిజన్‌ను కొనసాగించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం విశాఖ పౌరగ్రంధాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిపై ఉద్యమాన్ని చేయాలని, ఈ నెల 26న ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభానికి విశాఖ వస్తున్న రైల్వే మంత్రికి నిరసన తెలియజేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు. విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు విశాఖకు మొండి చెయ్యిచూపడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిలువుటద్దం అని విమర్శించారు. ఎక్కువ ఆదాయాన్ని చేకూర్చే విశాఖను రెండు డివిజన్లుగా విడదీసి విజయవాడ, రాయగడ డివిజన్లలో కలుపుతున్నట్లు ప్రకటించడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వాల్తేర్ రైల్వే డివిజన్ కొనసాగేలా కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం తీర్మానించింది.

ఈ కార్యక్రమానికి ఆంధ్రాయూనివర్సిటీ పూర్వపు వైస్‌చార్సలర్ కె..వి.రమణ ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, రైల్వే మాజీనాయకులు సిహెచ్.గాంధీ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, పీపుల్స్ ఫర్ ఇండియా నాయకులు బి.ఎల్.నారాయణ, ఎల్ఐసి యూనియన్ నాయకులు ఎన్.రమణాచలం, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ గౌరవాధ్యక్షులు డా॥బి.గంగారావు, పబ్లిక్‌సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కోకన్వీనర్ కె.ఎం.కుమార్‌మంగళం తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ రిప్రజెంటివ్ నాయకులు టి.కామేశ్వరరావు, కె.సంతోష్, సిఐటియు నగర నాయకులు వై.రాజు, డి.అప్పలరాజు, జి.పోలేశ్వరరావు, ఎం.సూరీడు తదితరులు పాల్గొన్నారు.

# అన్నూరు ప్లే స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



కంచరపాలెం: జీవీఎంసీ 40వ వార్డు పరిధి పార్వతీ నగర్ వద్ద నున్న అన్నూరు ప్లే స్కూల్ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పాఠశాల ప్రాంగణంలో చిన్నారులు ఉట్టి కొట్టారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక, రుక్మిణి, సత్యభామ వేష ధారణలో అలరించారు .కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఫరిద్ పర్యవేక్షించారు. ప్రిన్సిపాల్ షహరత్ బీబీ , ఉపాద్యాయులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గున్నారు .

# తడి -పొడి చెత్త సేకరణపై అవగహన



కంచరపాలెం: జీవీఎంసీ 37వ వార్డు పరిధి పలు ప్రాంతల్లో వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ మరియు పబ్లిక్ హెల్త్ వర్కర్స్‌కి తడి -పొడి చెత్త సేకరణ, ప్రజలు ప్లాస్టిక్ వినియోగం మాన్పించే విదంగా వారికి బుదవారం ఉదయం అవగహన కల్పించారు . ఈమేరకు జీవీఎంసీ కమిషనర్ సృజన ఆదేశాల మేరకు అవగహన సదస్సు నిర్వహించమని తెలిపారు. కార్యక్రమంలో బాగంగా తడి -పొడి చెత్త వేరు చేసే విదానం పై పారిశుధ్య సిబ్బందికి తర్ఫీదు నివ్వడం జరిగిందన్నారు. అదేవిదంగా ప్రజలు స్వచందంగా ప్లాస్టిక్ వినియోగం మానుకుని కాటన్ సంచులనే వాడాలని విజ్ఞ్యప్తి చేసారు .కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆచితూచి అడుగులు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం వహించాలన్న కుతూహలాన్ని మరోసారి వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో విస్ఫోట పరిస్థితి ఉందని అంటూ అదొక సంక్లిష్టమైన ప్రదేశంగా అభివర్ణించారు. అక్కడ హిందువులు, ముస్లింలు ఉన్నారనీ, సర్దుకుపోలేకపోతున్నారనీ, తాను మధ్యవర్తిత్వం చక్కగా నెరుపగలననీ ఆయన అంటున్నారు. భారత, పాకిస్థాన్ ప్రధానులతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం ట్రంప్ చెబుతున్న మాటలివి! ట్రంప్ భారత్‌కు మద్దతు ఇస్తున్నట్టు మీడియాలో ఇప్పటికే ప్రచారం అయిపోయింది. కానీ ట్రంప్ మాటలు చూస్తే మద్దతు ఇస్తున్నారా, కశ్మీర్ పరిస్థితి ఆందోళకరంగా ఉందని ప్రపంచానికి చాటుతున్నారా అనే సందేహం కలుగుతుంది. అమెరికా వైఖరి ఎప్పుడూ నమ్మదగినదిగా ఉండదు. భారత్‌కు మద్దతు ఇస్తూనే ఇరుకునపెట్టే రీతి లో మాట్లాడుతుంది. మన దేశంతో స్నేహం చేస్తూనే ఉపగ్రహంగా మార్చేసుకునే పథకాలు అమలు చేస్తుంది. ఏకకాలంలో భారత్‌ను, పాకిస్థాన్‌ను స్నేహదేశంగా నమ్మించగలదు. అమెరికాకు కావలసింది తమ ప్రయోజనాలను తీర్చుకోవడం, తమ అధిపత్యాన్ని కాపాడుకోవడం. స్నేహదేశం అని చెప్పుకోవడం కూడా ఈ లక్ష్యాల సాధనలో అనుసరించే ఒక వైఖరి! అమెరికా వైఖరిని మన దేశం మార్చడం సాధ్యం కాదు. మన ప్రభుత్వం చేయవలిసిందల్లా అమెరికాకు కానీ, మరే దేశానికి కానీ మన ఆంతరంగిక వ్యవహారాల్లో తలదూర్చే అవకాశం ఇవ్వకపోవడం. చైనా, పాకిస్థాన్‌లను శక్తిమే ర కట్టడి చేయవచ్చు, కానీ మిత్రరాజ్యాన్ని నియంత్రించడానికి నేర్పు కావాలె. జమ్ముకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేయడం సరైన నిర్ణయమా అనేది ఒక చర్చ అయితే, కేంద్ర ప్రభుత్వం తక్షణం చేయవలసింది ఏమిటనేది మరో చర్చ. కేంద్ర ప్రభుత్వం చతురతతో వ్యవహరించి తాము చెబుతున్న ఫలితాలను సాధించినట్టయితే 370 అధికరణాన్ని నిర్వీర్యం చేయడం సరైందేనని నిరూపించుకున్నట్టు అవుతుంది. స్వయం ప్రతిపత్తి రద్దు విషయంలో ఇప్పుడు జరుగుతున్న చర్చ భిన్నాభిప్రాయాలతో కూడిన ది. ఎవరి దృఢాభిప్రాయాలు వారికి ఉంటాయి. తీసుకున్న నిర్ణయం సరైందా కాదా అనేది భవిష్యత్ పరిణామాలను బట్టి తేలుతుంది. పరిస్థితి ని తమకు అనుగుణంగా మలుచుకున్నప్పు డే మోదీ చెప్పుకుంటున్న లక్ష్యం నెరవేరినట్టు. మోదీ ప్రభుత్వం తాము అనుకున్నది చేయడానికి అనేక అనుకూలాంశాలు ఉన్నాయి. మోదీకి స్వపక్షం, విపక్షం నుంచి పెద్దగా అడ్డంకుల్లేవు. పార్లమెంటులో తమ మాట నెగ్గించుకోగలుగుతున్నారు. జమ్ముకశ్మీర్ పరిస్థితిపై సుప్రీం కోర్టు కూడా కొంత వ్యవధి ఇవ్వాలన్నది. ఐక్యరాజ్య సమితి నుంచి కూడా ఒత్తిడి రావడం లేదు. తాను అనుకున్నది అమలు చేయడానికి మోదీకి ఇది మంచి తరుణం. జమ్ముకశ్మీర్, లడాఖ్ అభివృద్ధి గురించి ప్రధాని మోదీ తన దృక్కోణాన్ని చక్కగా వివరించారు. అక్కడి పిల్లలకు విద్య అం దించడం, నైపుణ్యం గరిపి ఉద్యోగాలు ఇవ్వడం తమ కర్తవ్యమని చెప్పారు. ప్రత్యేక ప్రతిపత్తి రద్దు చేయడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధాలు తొలిగి అక్కడి ప్రజలకు మరింత లాభం జరుగుతుందని వివరించారు. ఈ వాగ్దానాలనే మోదీ ప్రభుత్వం ఆచరణలో చూపవలసి ఉం టుంది. జమ్ముకశ్మీర్ ప్రజల మనసును చూరగొనడం ద్వారానే విమర్శకులకు తగు జవాబు ఇవ్వగలరు. కశ్మీర్‌లో ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను తెరిచినట్టు ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఉద్యోగస్తులు, విద్యార్థులు రావడం లేదు. వ్యాపారాలు సాగడం లేదు. రవాణా అంతంత మాత్రం గా ఉన్నది. ల్యాండ్‌లైన్ ఫోన్లు చాలా వరకు పునరుద్ధరించినప్పటికీ, మొబైల్, ఇంటర్‌నెట్ సౌకర్యం ఇంకా లేదు. రాజకీయ నాయకులు నిర్బంధంలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో కశ్మీర్ విషయమై అమెరికా విదేశాంగశాఖ అధికారి బుధవారం మాట్లాడిన తీరు గమనార్హమైనది. సమీప భవిష్యత్తులో మేం కోరుకునేది- కశ్మీర్‌లో నిర్బంధంలో ఉన్న వారి విడుదల, ప్రాథమిక హక్కుల పునరుద్ధరణ, ప్రధాని చెపినట్టుగా మొదట కేంద్ర పాలిత ప్రాంతంగా, తర్వాత రాష్ట్రంగా సాధారణ పరిస్థితులు ఏర్పడటం, రాజకీయ చర్చలు ప్రారంభించడం... అని ఆ అధికారి వివరించారు. పౌరుల పై ఆంక్షలు తొలిగిపోవాలని, చట్టబద్ధ విధానాలను అనుసరించాలని సూచించారు. జమ్ముకశ్మీర్‌పై తీసుకున్న నిర్ణయాలు భారత ఆంతరంగికమైనా, విదేశాలపై ప్రభావం చూపగలవని, ఈ ఉద్రిక్తత ను సడలించడానికి భారత్, పాకిస్థాన్ చర్చలు జరుపాలని ఆ అధికారి హితవు చెప్పారు. అమెరికా అధికారి వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం కావాలె.

## శ్రీచైతన్యలో అలరించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు


రాధాకృష్ణులు, గోపికలు వేషధారణలో చిన్నారులు

నర్సీపట్నం : శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన స్టార్ కిడ్స్ క్యాంపస్‌లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు పలువురిని అలరించాయి. ముందుగా సభను ప్రారంభించిన సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనం తరం తెలుగు ఉపాధ్యాయులు కృష్ణుని జన్మ వృత్తాంతాన్ని కృత్య రూపంలో వివరిం చారు. 1 నుండి 5వ తరగతి విద్యార్థులు రాధాకృష్ణులు, గోపికలు వేష ధారణలో ప్రాంగణాన్ని అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యరూపకాలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ లక్ష్మణ్, నాగమైథిలి, సత్యప్రభతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మాజీ మంత్రి ప్రస్తుతం ఉత్తర నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావు భీమిలి బీచ్ కి ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా కట్టిన బిల్డింగ్ కి రెండవ సారి భీమిలి జోనల్ కార్యాలయం అధికారులు . గురువారం నోటీసులు అంటించారు.

## చలపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక చలపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సబ్బవరం నందు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చలపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కృష్ణ, గోపికల వేషధారణలో విద్యార్థిని, విద్యార్థులు సందడి చేసారు. శ్రీకృష్ణ విగ్రహానికి పూజలు నిర్వహించి కీర్తనలు పాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్ల పండుగ గోపికలు ఉట్లు తాడు లాగుతూ ఉండగా కృష్ణ వేషధారణలోని వారు ఉట్లను కొడుతూ సందడి చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుమలేష్, భాస్కర్, రాజు, మురళి, గిరాజాభాను, దొరబాబు, మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఐ.ఆర్.డి.ఏ వారి ప్రకృతి మిత్ర కార్యక్రమంలో పాల్గొన్న యన్.యస్.యస్ విద్యార్థులు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం లో పర్యావరణం - పరిరక్షణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ వారి ప్రకృతి మిత్ర కార్యక్రమంలో యఎన్.యఎన్.యఎన్.వాలంటీర్ల సహాయముతో చిత్తు కాకితము లను సేకరించి రీసైక్లింగ్ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.దీనిలో భాగంగా అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల యన్.యస్.యస్.వాలంటీర్లు పనికి రాని కాకితములను సుమారు 200 కేజీలు వరకు సేకరించి ఐ.ఆర్.డి.ఏ ప్రకృతి వారికి అందజేశారు.ఈ సందర్భంగా పర్యావరణ - పరిరక్షణ గురించి చెట్లను నరకి పేపర్ గా అధికంగా వాడడం వలన కలిగే దుష్పరిమాణాలు గురించి వాలంటీర్లకు అవగాహన కలిగించారు. అయితే కాకితాలను తక్కువగా వినియోగించడం వలన చెట్లను నరికే అవసరం లేదని విద్యార్థులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసరు గంటసాల. వెంకట్,మరియు యన్. యల్.యన్ మాణిక్యాంబ గారి ఆద్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా యన్.యస్. యస్ వాలంటీర్లను ప్రిన్సిపల్ డొంకాడ.గిరి అభినం దించారు.

## లక్ష్మమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస పూజలు



చోడవరం: పట్టణంలోని వెలమవీధి లక్ష్మమ్మతల్లి ఆలయంలో శ్రావణమాసం నాల్గవ గురువారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి పెద్దయెత్తున మహిళలు అమ్మవారిని దర్శించి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులతో పాటు,ఎమ్మెల్యే సోదరుడు పప్పల రమణ మూర్తి, ఓరుగంటి నెహ్రూ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**అంభేరుపురంలో ఘనంగా శంకాలమ్మ పండుగ :**

మండలంలోని అంభేరుపురం గ్రామంలో శంకాలమ్మ పండుగ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దొడ్డివారి కళ్లాలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన పండుగ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక ప్రదర్శనలతో అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. రాత్రి పలు వినోద కార్యక్రమాలు జరిపారు.

## గ్రామ సచివాలయం అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న డి.వై.ఎఫ్.ఐ, ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు

చోడవరం-రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్న గ్రామ సచివాలయ పోస్టులకు అవసరమైన సిలబస్ మెటీరియల్‌ను భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య(డి.వై.ఎఫ్.ఐ)జిల్లా నాయకులు గురువారం పంపిణీ చేశారు. స్థానిక ప్రేమ సమాజం నూతన భవ నంలో శిక్షణలో పాల్గొంటున్న అభ్య ర్థులకు వీటిని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి యస్.వి.నాయుడు, కె.సోము నాయుడు, సి.ఐటి.యు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, రిటైర్డు అధ్యాపకులు ఎన్.దేముడు, ఆర్క్ ప్రసాద్, ప్రేమ చంద్రశేఖర్, వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి విద్యార్థి ఎంపిక

రావికమతం : మరుపాక ఏపి మోడల్ స్కూల్ విద్యార్థి కొల్లూరు భానుచందర్ ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థుల జాబి తాను విడుదల చేశారు. మరుపాక ఏపి మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదివిన రావికమతం చెందిన భానుచందర్ పది గ్రేడ్ మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మరుపాక ఏపి మోడల్ స్కూల్లో పది గ్రేడ్ సాధించిన ఇద్దరు విద్యా ర్థులు తొలి విడతలోనే ట్రిపుల్ ఐటికి ఎంపిక య్యారని ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. రెండో విడతలో భాను చందర్ నూజివీడు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని ఆమె వివరించారు.

## లారీ ఢీ: మహిళా హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం




కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళా హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శ్రీమతి కోట విజయలక్ష్మి ( 1992 బ్యాచ్ జనరల్ నెంబర్ 2715).గురువారం విధినిర్వహణలో భాగంగా రాజమహేంద్రవరం కోర్టులో సాక్ష్యం చెప్పుటకుగాను తన హోండాయాక్టివా ఏపీ05డిసి2715 వాహనంపై వెళుతుండగా రంగంపేట శివారు అట్టల ఫ్యాక్టరీ దగ్గరకు ఉదయం 9 గంటల సమయంలో వెనక నుండి (పెద్దాపురం నుండి రాజానగరం )వైపు వెళుతున్న ఏపీ16 టిఎస్ 4649 నెంబర్ లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో ఈప్రమాదం చోటు చేసుకొంది.కనీసం హారన్ కొట్టకుండా వెనకనుండి వచ్చి ఢీ కొట్టి ఆమెను కొంత దూరం ఈడ్చుకు పోయింది. లారీ ముందు భాగంలో ఉన్న రెండవ వరుస ఎడమ ప్రక్క టైర్ల కింద ఇరుక్కుపోయి చనిపోయినట్లు. లారీ వెనుక మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న రంగంపేట వి.ఆర్. ఓ. నాగులపల్లి శ్రీనివాసరావు, ఇచ్చిన ఫిర్యాదుపై పెద్దాపురం డి.ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం రంగంపేట ఏ.ఎస్సై సుబ్బారావు కేసు నమోదు చేయగా, శవపంచనామాను రంగంపేట ఇంచార్జ్ ఎస్సై సామర్లకోట ఎస్సై వి.ఎల్.వి. కె సుమంత్ దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.మహిళా కానిస్టేబుల్ మృతిపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీఅద్నాన్ నయీమ్ అస్మి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే పెద్దాపురంలో గల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్దకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి వివరాలు అడిగితెలుసుకున్నారు .అనంతరం పెద్దాపురం డిఎస్పీ అరిటాకుల శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీపి. సుంకర మురళీమోహన్, పిఠాపురం సి.ఐ.సూరి అప్పారావు, పెద్దాపురం ఎస్సై వి. సురేష్ పోలీస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బలరాం, ప్రెసిడెంట్ సత్య మూర్తి, మహిళా ఏ.ఎస్సైలు, మహిళా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని ఏఎస్సై హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ పాల్గొని, చనిపోయిన మహిళా హెడ్ కానిస్టేబుల్ కోటి విజయ లక్ష్మి మృత దేహానికి నివాళులర్పించి మీతురాలి కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.



## తిండి అయినా పెట్టండి -ఇసుక అయినా ఇవ్వండి

### భవన నిర్మాణ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన

### సిపిఐ ..ఏఐటియుసీ ఆధ్వర్యంలో నిరసన

కాకినాడ: తిండి అయినా పెట్టండి -ఇసుక ఇవ్వండి అనే నినాదంతో భవన నిర్మాణ కార్మికులు సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వందలాదిమంది నిర్మాణ రంగ కార్మికులు కాకినాడలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు .కాళీ ప్లేట్లు పట్టుకుని తిండి అయినా పెట్టండి అయినా ఇసుక అయినాఇవ్వండి అని పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు .ముందుగా స్థానిక మెక్లారిన్ స్కూల్ గ్రౌండ్ నుండి బయలుదేరిన ప్రదర్శన నేరుగా ఈరోజు జిల్లా పరిషత్ సమావేశంలో సమావేశంలో జరుగుతున్న జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ముట్టడించాలని ఆందోళనకారులు నిర్ణయించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ నాయకత్వంలో ముట్టడించడానికి బయలుదేరిన పార్టీ శ్రేణులు సమావేశం కొద్ది దూరంలోనే పోలీసులు డీఎస్పీ ఆధ్వర్యంలో వారిని అడ్డుకున్నారు .ఒకపక్క ఆందోళనకారులు తాము నేరుగా మంత్రులు వద్దకు వెళతామని చెప్పగా పోలీసులు అనుమతి లేదని వాదించారు .దీంతో అర్థగంట పాటు పార్టీ శ్రేణులకు పోలీసులకు తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది .అనంతరం కలెక్టరేట్‌కు చేరుకున్నారు.గేట్ వద్ద ఆందోళనకారులు రోడ్డుకి అడ్డంగా కూర్చుని ముట్టడించారు .అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఇసుక లేక వేలాది మంది కార్మికులు జిల్లాలో అర్ధాకలితో అలమటిస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు .జూన్ జూలై మాసం కావడంతో కార్మికుల పిల్లలు స్కూల్ ఫీజు కట్టలేక ఒకపక్క అప్పులు చేస్తూ జీవితం సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు .రైతుల ఆత్మహత్యలు వాలే ఇక మేము కూడా ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రభుత్వం వైఖరి ఉందని ఆయన విమర్శించారు .కొత్త ప్రభుత్వం నూతన విధానం త్వరితగతిన అమలు చేయాలని గత రెండు నెలలుగా సిపిఐ ఏఐటియుసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పెడసవిన పెట్టిందని ఆయన విమర్శించారు.కార్మికులు పనులు లేక కుటుంబాన్ని పోషించలేక అప్పులు బాధలో ఉంటే ప్రభుత్వం మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు .కొద్దిగా తెరిసిన ఇసుక రీచ్‌లో ఇసుక దళారుల అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని రెండు యూనిట్ల ద్వారా రూ.12వేలకు అమ్ముతున్నారన్నారు. అటువంటి సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ సెప్పిన ఆయన వినలేదని తెలియజేశారు .స్థానిక అధికారులు బిల్లులు కూడా ఇవ్వకుండా తరలిస్తున్నారని అని తెలియజేశారు .ఇసుక రేట్లను ప్రభుత్వం నియంత్రించాలని అయన అన్నారు . మత్స్యకారులకు వేట నిషేధం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు భవన నిర్మాణ కార్మికులకు రెండు నెలలకు కార్డు కలిగిన ప్రతి భవన నిర్మాణ కార్మికులకు ఎకౌంట్లో నెలకు పదివేల రూపాయలు జమ చేయాలని ఆయన తెలియజేశారు .జిల్లా లోపెండింగ్లో ఉన్న సంక్షేమ బోర్డు లో మూడు కోట్ల నిధులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కార్యాలయంలో సంవత్సరాల కొద్దీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డి సి ఎల్ ఇన్చార్జి తో కాలం గడుపుతున్నారని వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన పేర్కొన్నారు .చంద్రన్న బీమా పథకం పేరుతో గత ప్రభుత్వం రాజన్న బీమా పథకం పేరుతో ఈ ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులను దుర్వినియోగం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని ఆయన పేర్కొన్నారు .ఈనెల 26న విజయవాడలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో లో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి ఎస్ నారాయణ ,ఏఐటియుసి కార్యదర్శి టి .అన్నవరం ,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లోవ రత్నం ,వీరమణి ,భవన నిర్మాణ కార్మిక నాయకులు పెద్దిరెడ్డి త్రిమూర్తులు ,దొరబాబు ,బాబ్జి ,పప్పు ఆదినారాయణ ,రమణ ,లక్షణరావు ,వై బాబి ,అర్జునరావు కృష్ణ ,పెదిరెడ్డి వెంకన్న ,గంటా జాన్‌ప్రకాష్ ,సత్యనారాయణ, సత్తిబాబు, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**ASTROLOGY**
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

**FINANCE**
(with A/c Pay)
Govt. Reg. No. 136/2009
96665 47338

# కశిరెడ్డిపాలెం బస్సును కొనసాగించాలి

రోలుగుంట : రద్దు చేసిన నర్సీపట్నం కసిరెడ్డిపాలెం ఆర్టీసి సర్వీసును తిరిగి కొనసాగించాలని గుండుబాడు, జగ్గంపేట, కొత్త కోట, మాకవరపాలెం మండలం తూటిపాల, తాడపాల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు పంపించామని వారు పేర్కొన్నారు. నర్సీపట్నం డిపోకు చెందిన ఆర్టీసి బస్సు రోజుకి మూడు సార్లు చెట్టుపల్లి, రోలుగుంట, కొత్తకోట గ్రామాల మీదుగా కసిరెడ్డిపాలెం వరకూ తిరిగేదని, ఆదాయం సరిగాలేదనే కారణంతో దీన్ని రద్దు చేయడం తగ దన్నారు. ఇదే సమస్యను పలుమార్లు మండల సమావేశాల్లో ప్రస్తావించినప్పటికి పునరుద్దరించకపోవడం అన్యాయమని ఆయా గ్రామాల నాయకులు కిల్లాడ మాలినాయుడు, నక్కా రమణ, కిల్లాడ అప్పలరాజు, శానాపతి ఆదినారాయణ, చీపురుపల్లి రామారావు పేర్కొన్నారు.

# ఫసల్ బీమాలో 1300 మంది చేరిక

మాకవరపాలెం : ఖరీఫ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకంలో 1300 మంది రైతులు చేరినట్లు మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నేపథ్యంలో వరి, చెరకు సాగు చేస్తున్న వారు మీ సేవా కేంద్రాల్లో, బ్యాంకుల్లో బీమా చేయించుకున్నట్టు చెప్పారు. వర్షాలు లేకపోవడంతో నాట్లు పూర్తి కాలేదని, అయితే ఈ నెలాఖరు వరకు నాట్లు వేసుకోవచ్చునని సూచించారు.

# మందుబాబులుకు జరిమాన, జైలుశిక్ష

పరవాడ : పరవాడ మండలములో మద్యం సేవించి పట్టుబడిన 27మందికి అనకాపల్లి కోర్టు 21,300 అపరాధ రుసుము విధించిందనీ స్టీల్ ప్లాంట్ సిఐ బంగారుపాప,పరవాడఎస్ ఐ కె.రామకృష్ణ తెలిపారు. అనకాపల్లి మండలము మారేడిపూడి గ్రామానికి చెందిన చెవిటి కిరణ్ కు 1000అపరాదరుసుము, రెండురోజులు జైలుశిక్ష విదించిందనీ సిఐ బంగారుపాప,ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. అనంతరము అదికార్లు మాట్లడుతూ మద్యంసేవించి వాహనము నడిపితే ఎంతటివారినైనా సహించేది లేదని తెలిపారు.

## కోటవురట్ల ఏపిఎంగా కుమారి

కోటవురట్ల : కోటవురట్ల ఐకేపిలో ఏపిఎంగా రమణకుమారి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఏపిఎంగా పని చేసిన కరుణానిధి యలమంచిలి క్లస్టర్ స్త్రీనిధి మేనేజర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రమణకుమారి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతో గ్రామైక్య సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE IIND ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.819/2017 IN I.P 42/2015**
**Between :**
**Kandregula Surya Apparao ...Petitioner**
**And:**
**Kaki Maheswara Reddy and others ...Respondents**
**To**
**R-7 : Budha Rajendra Prasad, Father's name not known to the petitioner, C/o. Nookabica Traders, Hindu, aged about 30 years, residing at Opp.Kethavarapu Maheswara Metal Stores, Kanithi Road, Gajuwaka, Visakhapatnam.**
**R-24 : D.Ranjit Kumar, Surname and Father's name not known to the petitioner, Hindu, aged about 47 years, residing at Dr.No.12-25-7, Sitaram Nagar, B.C.Road, Gajuwaka, Visakhapatnam.**
**NOTICE**
Please take notice that the above named petitioner filed the above petition for declaring him as an Insolvent against you before this Honourable Court and the matter is coming for your appearance and the matter stands posted to **03-09-2019**, on that day you are personally or through Advocate attend before this Honourable Court at **10.30 a.m.**, failing which the matter will be decided as per law in your absence.
**Shaik. Anarkali,**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No: 9010810570**

# జుత్తాడ పాఠశాలకు ఎల్అండ్‌టి కంపెనీ వితరణ

## విద్యార్థులకు లక్షా యాభైవేల రూపాయల విలువైన పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎల్అండ్‌టి ప్రతినిధులు, గ్రామ పెద్దలు

చోడవరం : మండలంలోని జుత్తాడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు విశాఖ ఎల్ అండ్ టి కంపెనీ వారు ఒక లక్షా యాభైవేల రూపాయల విలువైన పుస్తకాలు, స్కూల్ బ్యాగులను గురువారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేదెల సన్యాసిరావు ఆధ్వర్యంలో సంస్థ డి.జి.ఎం, విశ్వనాథన్, కో ఆర్డినేటర్ రామ జోగారావులు పాల్గొని విద్యార్థులకు అంద చేశారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మళ్ళ అప్పల సత్యనారాయణ, హైస్కూల్ కమిటీ ఛైర్మన్ పీలా గణేష్, మాజీ ఎంపీపీ మళ్ల కోటేశ్వర రావు రాపేటి త్రినాద్, దొడ్డి ప్రసాద్, బి.శ్రీనివాస రావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మయ్య డ్రైనేజీ సమస్య తీరింది

## -ఎమ్మెల్యే చొరవతో ఊపిరి పీల్చుకున్న కెజిబివి సిబ్బంది



దేవరాపల్లి : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు గ్రామం బేతపూడి కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో పదేళ్లుగా డ్రైనేజీ సమస్యతో సతమతమవుతున్న సిబ్బందికి ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు చొరవతో డ్రైనేజీ సమస్య సద్దుమణిగిందని పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

గురువారం కెజిబివి పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే బూడి డ్రైనేజీ సమ స్యపై ఆరా తీయగా తహశీల్దార్ జె. రమేష్ బాబు ఈ విషయమై సర్వేను పిలిపించి ప్రభుత్వ స్థలమును గుర్తించి డ్రైనేజీలో మురికి నీటిని ప్రభుత్వ స్థలంలో చేరే విధంగా వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశిం చడంతో ఈ సమస్యకు పరి ష్కారం లభించింది అంటూ కెజిబివి సిబ్బంది, విద్యార్థులు, ఆనందం వ్యక్తం చేశారు.

# కస్తూరిభా పాఠశాలకు బీరువా వితరణ



దేవరాపల్లి : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దాసరి అబద్ధం(దేవరాపల్లి బుక్ షాప్ యజమాని)గురువారం కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలకు తనవంతు సాయంగా ఒక బీరువాను గిఫ్ట్ గా ఎస్వో ఎం. విజయకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్వో మాట్లాడుతూ పాఠశాలకు చాలా మంది దాతలు చాలా వస్తువులు విరాళంగా ఇచ్చారని వాటితో మా విద్యార్థులకు అన్ని వసతులను కల్పించడంతోపాటు చక్కటి విద్యను కూడా అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# 280 మందికి ఉచిత వైద్య పరీక్షలు



సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు గురువారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 280 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం గుల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రండాక్టర్ ఎమ్.వెంకట రమణ పాల్గొని హెచ్ఐవి ఎయిడ్స్ మరియు టిబి సుఖ వ్యాధులపై అవగాహన చేశారు. అలాగే హెచ్ఐవి పరీక్షలు చేసి అక్కడే రిపోర్టులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జి.రవి, మాజీ సర్పంచ్ బి.సత్యం, మెడికల్ సూపర్‌వైజర్ ప్రసాద్, శివ, ఏఎన్ఎమ్ చిన్నమ్మలు, ఆశా వర్కర్లు, డి.ఆర్.పి అప్పారావు, ఎస్.పి.విరమణ, లింక్ వర్కర్స్ జి.కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

# సన్‌స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



భీమునిపట్నం: స్థానిక కీటిన్‌పేటలో గల సన్‌స్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి ప్రజ్వలన చేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోలాటం, ఉట్టి కొట్టడం, వసు దేవ కృష్ణ, కాకతీయ మర్దనం, గోపికల వస్త్రాపహరణ, వెన్న చిలుకుట, యశోద కృష్ణ మొద లగు దృశ్యమాలికలు, చిన్నారుల నృత్యాలు, శ్రీకృష్ణ లీలలు అనే ద ృశ్య రూపకంలో అబి. నయం చేశారు. అనంతరం సన్ స్కూల్ కరస్పాండెంట్ కైత పల్లి శ్రీనివాసరావు మాట్లా డుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి ఎంతగానో అవసరమని. వీటితో పాటు భక్తి తత్పరతను కూడా విద్యార్థులు అల వర్చుకోవాలని హిందూ సంప్రదాయాన్ని గౌరవిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేత



అనంతగిరి జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సమస్యలపై అనంతగిరి మండల తహసీల్దార్ కార్యాలయం లో అధికారులకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

అనంతగిరి : మండల కేంద్రంలోగల బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చదువుకొనేందుకు సరి పడా గదులు సమకూర్చాలని త్రాగునీరు, మరుగు దొడ్లు, స్నానపు గదులు, విద్యార్థులకు సరిపడేంత లేవని వెంటనే ఈ సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ అనంతగిరి జూనియర్ కళాశాల విద్యార్థులు అనంతగిరి మండల తహసీల్దార్ కార్యాలయం లో అధికారులకు వినతి పత్రం అందజేశారు, వీరితో పాటుగా ఎస్ఎఫ్ఐ నాయకులు వి, శ్రీనివాస రావు ఎస్.అప్పాలరాజు, కె.మోహన్, విద్యార్థినులు సంధ్య తదితరులు పాల్గొన్నారు గిరిజన సంఘం నాయకులు ఎస్ కొండలరావు పాల్గొన్నారు,

# విశ్వ బ్రాహ్మణుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

## - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకన్న



దేవరాపల్లి : విష్ణుడు విశ్వబ్రాహ్మణులు పూర్తికి రక్షణ కల్పించి అన్ని వృత్తులతో సమానంగా ఆర్థికంగా సహాయం ముడి సరుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది గురువారం విశ్వబ్రాహ్మణుల వృత్తిలో వస్తున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. విశ్వబ్రాహ్మణుల కష్టాలపై సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యుడు డి.వెంకన్న మాట్లాడుతూ ,వడ్రంగి వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి గతంలో మూడు సరుకు సక్రమంగా దొరక డంతో పని దొరికేదని ఇప్పుడు అదిలేకపోవ డంతో ఖాళీగా ఉండవలసి వస్తుందని అలాగే ఫర్నిచర్ ఎక్కువగా ప్రస్తుతం ప్లాస్టిక్ రావడంతో పనులు కూడా తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తు న్నాయని చేతు వృత్తి దారులైన విశ్వ బ్రాహ్మణు లకు ప్రభుత్వం పది వేల రూపాయలు ఆర్థిక సాయం వీరికి కూడా అందించాలని అందుకు తగు చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అప్పన్న గోశాలలో గోకులాష్టమి గోపూజ వేడుకలు



సింహాచలం : సింహాచలం దేవస్థానం వారు శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని 24 వ తేదీ శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు సూచనలు మేరకు గోకులాష్టమి గోపూజ పేరుతో శ్రీ కృష్ణ భగవంతుని పూజ మరియు గోపూజ వేడుకలు జరపనున్నారు. సింహగిరి పై గల గోకులంలో ఉచిత గోపూజలు మరియు కృష్ణాపురం గోశాలలో ఉదయం 9 గం ల నుండి శ్రీ క ృష్ణ జన్మాష్టమి ప్రత్యేక వేడుకలు జరపనున్నట్టు కనుక భక్తులు ఈ వేడుకలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించవల సిందిగా కోరారు. ఈ వేడుకలు పురస్క రించు కుని అప్పన్న ఆల యంలో విశేష పూజలు జరపనున్న నేపథ్యంలో దర్శనాలు రాత్రి 7 వరకే లభించునని ఆలయ అధికారులు తెలిపారు.

## భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో

# గ్రామ సచివాలయం ఉద్యోగులకు ఉచిత శిక్షణా తరగతులు



కంచరపాలెం : బారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఊర్వశీ కూడలి వద్ద నున్న బొట్టా నర్సింగరావు భవనంలో గురువారం ఉదయం ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిచారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన రిటైర్డ్ సి.బి.ఐ డిఎస్పి సునీల్ రెడ్డి మాట్లడుతూ బి.ఎన్.ఆర్ పౌండేషన్ ఇంటువంటి కార్యక్రమలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.అభ్యర్థులు పరిక్షలకు సన్నధమవాలన్నారు. నిరుద్యోగ యువతకు సచివాలయం ఉద్యోగాలు మంచి అవకాశమన్నారు. కార్యక్రమంలో బాగంగా అభ్యర్థులు సచివాలయ ఉద్యోగాలకు ఈవిధంగా సిద్ధంకావాలో అన్న విశయమై పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పాల్గున్న బి.ఎన్ .ఆర్ పౌండేషన్ వ్యవస్థాపకురాలు బొట్టా ఈశ్వరమ్మ మాట్లడుతూ భవిష్యత్‌లో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో బి.ఎన్.ఆర్ పౌండేషన్ సభ్యులు బి.వెంకటరావు, డి.వై.ఎఫ్.ఐ నాయకులు ఎం. గణేష్ ఎస్.శరత్ పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి 64 వ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం: పద్మభూషన్ మెగాస్టార్ చిరంజీవి 64వ జన్మదిన వేడుకలు మెగా ఫ్యాన్స్ ఆద్వర్యంలో భీమిలి చిన్న బజార్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కదిరి జగన్నాథం,అచ్చిబాబు, .అప్పారావు,రాంభుక్త.ప్రభాకర్ నాయుడు, కె. నాగేంద్ర,కె. ముత్యాలరావు, వై.హరి,యస్.శ్రీను, మొకర.నర్సింగ్,కె. ఉపేంద్ర,ఎం.శంకర్ తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కొత్తగా ఏ పథకం వచ్చినా

# మొదటి ప్రాధాన్యత చోడవరంకు వచ్చేలా కృషి చేస్తా

### బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే - కరణం ధర్మశ్రీ



గురుకుల పాఠశాల ప్రారంభోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏ పథకం ప్రవేశపెట్టిన మొదటి ప్రాధాన్యతగా చోడవరం నియోజకవర్గంకు వచ్చేలా తనవంతు కృషి చేసి ఈ నియోజకవర్గ ప్రజలకు అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణంలోని కోపరేటివ్ కోలనీలో నూతనంగా మంజూరైన మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 65 బాలబాలికల గురుకుల పాఠశాలలు మంజూరు కాగా మొదటి ప్రాధాన్యతగా చోడవరంకు బాలికల గురుకుల పాఠశాల మంజూరు చేయడం జరిగిందని, దీనికోసం మండలంలోని జన్నవరం గ్రామంలో 10 ఎకరాల స్థలం ఎంపిక చేయడం జరిగిందని, ఈ స్థలంలో సుమారు 30 కోట్ల రూపాయలతో అన్ని మౌళిక వసతులతో కూడిన భవణాలు నిర్మాణం చేపట్టి రాష్ట్రంలోనే మోడల్ గురుకుల పాఠశాలగా తీర్చిదిద్దడం జరుగుఉందన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా చోడవరంలో ప్రైవేటు భవణంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది 5, 6,7,8 తరగతులు ప్రారంభించడం జరుగుతుందని,గ్రామీణ ప్రాంత పేద విద్యార్ధినిలకు ఇంగ్లీషు మీడియం బోధన పూర్తి ఉచితంగా అందించేందుకు గురుకుల పాఠశాల ఏర్పాటు చేశామని ఈ ప్రాంత విద్యార్ధినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ డాక్టర్ బద్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో పెదనరవ, నరసీపట్నం, అనకాపల్లి ప్రాంతాలలో బాలుర గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయగా బాలికల పాఠశాల మొదటి సారిగా చోడవరంలో ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే పాయకరావు పేటలో ఏర్పాటు చేస్తామని, క్వాలిఫైడ్ గెస్ట్ టీచర్లుతో విద్యాభ్యాసం,భోజన వసతి కల్పించడం జరుగుతుందని, విద్యార్ధినిలు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే సోదరులు పప్పల వెంకట రమణ,ఏడువాక సత్యారావు, ఎం.ఈవో పి.అచ్యుతరావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వి.రత్నకుమారి, రిటైర్డు తహసీల్దారు పెంట కోట అప్పలనాయుడు, వై.సి.పి, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, మహిళా అధ్యక్షురాలు అల్లాడ భవానీ,కలగర్ల శేషు, ఓరుగంటి నెహ్రూ, దొండా రాం బాబు, బొడ్డేడ సూర్యనారాయణ, బెహరా సత్యారావు, శరగడం నాగేష్, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, బొడ్డు శ్రీరామమూర్తి, జొన్నాడ శ్రీనివాస రావు, జ్యోతుల రమేష్, పెంటకోట అచ్చింనాయుడు,ఉప్పల బాబు, సకలా సూరిబాబు పాల్గొన్నారు.

## మాధవనగరం గ్రామాన్ని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాధవనగరం గ్రామస్థులు

నాతవరం : మాధవనగరం గ్రామంను చమ్మచింత రెవెన్యూ నుంచి వేరు చేసి మాధవనగరం గ్రామాన్ని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని నర్సీపట్నం జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో గురువారం మాధవనగరం గ్రామస్థులు నాతంవరం తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాధవనగం గ్రామస్థులు మాట్లాడుతూ తాండవ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో ఇళ్లు, భూములు కోల్పోయినందుకు గాను తమకు ఒక ఎకరం భూమి, ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చారన్నారు. అప్పట్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇళ్ల స్థలం ఇచ్చిన అప్పటి జిల్లా కలెక్టర్ కాకి మాధవరావు పేరును మా గ్రామానికి మాధవనగరంగా పేరు పెట్టుకున్నా మన్నారు. అప్పట్లో రైతులకు సుమారు 370 ఎకరాల భూమి ఇచ్చారని తెలిపారు. సదరు భూములకు డి పట్టాలు కూడా అందజేశారన్నారు. చమ్మచింత రెవెన్యూలో ఉండటం వల్ల ఆ భూములు ఏజెన్సీ భూములుగా ఉండి పోయాయని, తమ గ్రామాన్ని ప్లయిన్ ఏరియాగా గుర్తించి తమ భూములకు హక్కు కల్పించాలని కోరారు. బొడ్డేరు తూర్పు భాగాన ఉన్న ప్రాంతం ప్లయిన్ ఏరియా గాను, పడమర ఉన్న భూభాగాన్ని ఏజెన్సీగా గతంలో ప్రభుత్వ అధికారులు చెప్పారన్నారు.

దీంతో తమ గ్రామం ఏజెన్సీగా నమోదు కావడం వల్ల ప్రభుత్వం రాయితీలతో పాటు భూమిపై హక్కు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 150 ఎకరాలకు పాసు పుస్తకాలు ఇచ్చారని, మిగతా భూములుకు పాసు పుస్తకాలను నేటికి ఇవ్వలేదన్నారు. ఆ పాసు పుస్తకాలు ఇచ్చి భూహక్కు కల్పించాలని వారు కోరారు. అలాగే మా గ్రామానికి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వారు కోరారు. అలాగే బొడ్డేరు తూర్పు భాగం ఉన్న ప్రాంతం ప్లయిన్ ఏరియా కావున మా గ్రామాన్ని చమ్మచింత రెవెన్యూ నుంచి తొలగించి ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నంబారు బాబురావు, గ్రామ ప్రజలు కూనిశెట్టి దివాణం, అడిగర్ల దివాణం, మిల్లు భాస్కర్, గుడివాడ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది : మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



నర్సీపట్నం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుం దని రాష్ట్ర పర్యాటకశాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం నర్సీపట్నం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని నర్సీ పట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ, నర్సీపట్నం మున్సిపాలిటీలకు సంబంధించి ఎంపికైన గ్రామ, వార్డు వాలంటీర్లతో పరిచయ వేదికకు కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించిందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క గ్రామ, వార్డు వాలంటీర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆర్డీవోకు సూచించారు. ఆ భూముల్లో ఎస్ఈజడ్ ఏర్పాటుకు, ఎంఎస్ఎంఈ వారితో మాట్లాడి చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటిలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడం జరుగు తుందన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా పెద్ద చెరువు అభివృద్ధి, బలిఘట్టం అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని నవరత్నాల ద్వారా వారికి అన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా రూపొందించారన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లకు సంబంధించి నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 1335 మంది వలంటీర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో అత్యధికంగా మహిళలకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ఆర్డీవో గోవిందరావు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యంని సాధించడంలో భాగంగా గ్రామ సచివాలయ లను ఏర్పాటు చేస్తున్నందున, సెప్టెంబర్ మొదటి వారంలో అభ్యర్థులకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండడానికి గ్రామ, వార్డు వాలంటీర్ల ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం మండల అభివృద్ధి అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పిడుగు పడి గేదె మృతి



సబ్బవరం : మండలంలోని ఇరువాడ గ్రామంలో గత రాత్రి వర్షం కారణంగా పిడుగు పడి గేదె మృతి చెందింది. కల్లంలో కట్టిన గేదె బుధవారం రాత్రి పిడుగు పడి శానాపతి బంగారయ్య, పైడియ్యకు చెందిన సుమారు 60 వేల రూపాయలు విలువ గల గేదె మృతి చెందింది. గురువారం ఉదయం కల్లంలో వెళ్లి రైతు బంగారయ్య చూడగా బుధవారం రాత్రి పిడుగు పడి గేదె మృతి చెందిందని నిర్ధారించుకుని గురువారం ఉదయం 10 గంటలకు తహశీల్ధార్ కార్యాలయానికి ఫిర్యాదు చేసారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## అప్పన్నను దర్శించుకున్న నాల్కో సిఎండీ డా. సికే.చంద్



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారిని గురువారం నాడు నాల్కో సిఎండీ డా'' సి కే చంద్ స్వామివారిని దర్శించు కున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్ర దాయం ప్రకారం స్వాగతం పలుకగా బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చక స్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేశారు. అనం తరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామి వారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

## ఎగువ శోభ పంచాయతీ కొత్తవలస

# హెక్టాగూడ గ్రామాలకు త్రాగు నీరు అందించాలి

### సీపీయం నాయకులు మాజీ ఎంపీటీసీ దీసరి గంగరాజు



అనంతగిరి ఎగువ శోభ పంచాయతీ, ఎగువ శోభ,హెక్టాగూడ, గ్రామాలలో త్రాగు నీరు లేకపోవడంతో మండల కేంద్రము అనంతగిరి లో ధర్నా చేస్తున్న గిరిజన మహిళలు

అనంతగిరి : ఎగువ శోభ పంచాయతీ కొత్త వలస హెక్టాగూడ గ్రామాలకు రెండు వారాలుగా మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదంటూ స్థానిక గిరిజన మహిళలు అనంతగిరి మాజీ ఎంపిటిసి దీసరి గంగరాజు ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో రోడ్డెక్కి గురువారం ఉదయం ఆందోళన చేపట్టారు.

ప్రభుత్వాలు మారినా మాకు త్రాగునీరు లేక బురదనీరు త్రాగుతూ జ్వరాల బారిన పడు తున్నామని ఇదివరకు అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా, మాగ్రామాలకు మంచి నీరు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ప్రభుత్వ అధి కారులు మాగ్రామాలకు త్రాగు నీరు ఇప్పించా లని కొత్తవలస హెక్ట గూడా గ్రామస్తులు కోరుతున్నారు.

## హై కోర్టు విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలి



భీమునిపట్నం : ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం తమ విధు లను బహిష్కరించారు. హైకోర్టు విశాఖపట్నం లో ఏర్పాటు చేయా లని వారు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. వీరికి మద్దతుగా విశాఖ పట్నం నుండి వచ్చిన న్యాయవాదులు కూడా తమ విధులను బహిష్కరించి సంఘీభావం తెలి పారు. ఈ ధర్నాలో సీనియర్ న్యాయ వాదులు గౌతమ్, పార్వతీశం, రామలింగరాజు, బార్ అసోసియేషన్ సెక్రటరీ మరుపిళ్ల వెంకటేశ్వర రావు, కోశాధికారి సునీల్ మహిళా న్యాయ వాదులు కనక మహాలక్ష్మి, అరుణ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆరిపాకలో నెంబర్-1 ఏటిఎమ్ నగదు చోరీకి ప్రయత్నం



సబ్బవరం : సబ్బవరం మండలంలోని ఆరి పాక గ్రామంలో నెంబర్-1 ఏటిఎమ్ బుధవారం రాత్రి కొంత మంది దుండగలు చోరీ చేసే ప్రయత్నం చేసారు. ఎటిఎమ్ సంబంధించి అన్ని వస్తువులు అన్ని చిదగొట్టారు. ఎంతకీ ఓపెన్ అవ్వలేదు. డబ్బులు ఏమీ పోలేదు. ఇంతలో కొంత మంది స్థానికులు వచ్చే సరికి ఆ దుండగులు పరారీ అయ్యారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ ఆర్.వి.వి.ఎస్.ఎస్ చంద్ర శేఖర్‌రావు తమ సిబ్బందితో వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి విశాఖపట్నం క్లూస్ టీమ్ సిబ్బందిని రప్పించి వేలి ముద్రలు సేకరించి ఆ నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

### ప్రభుత్వ ఆసుపత్రి మహిళా వైద్యాధికారిణిగా డాక్టర్ సుగుణ



యలమంచిలి: యలమంచిలిలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మహిళా వైద్యాధికారిణిగా డాక్టర్ డి. ఎమ్.ఎన్. సుగుణని జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ద్వారా సుగుణని మహిళా వైద్యాధికారిణిగా నియమించడం జరిగింది.

## ఘనంగా పొలిమేరమ్మ నల్లమారమ్మ అమ్మవార్ల ఉత్సవ వేడుకలు



యలమంచిలి : యలమంచిలి పరిసర ప్రాంతాలు అయిన షేక్ ఆలీ పాలెంలో నల్లమారమ్మ అమ్మవారి పండుగ మరియు కొత్త ఎర్రవరంలో పొలిమేరమ్మ వారి పండుగలు ఘనంగా జరిగాయి. పండుగ సంద ర్భంగా భారీ మందు గుండు సామాగ్రి కాల్చడం జరిగింది. తెల్ల వారు జామున నుండే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్న వైసీపీ : ఎమ్మెల్సీ పప్పల



యలమంచిలి : ప్రభుత్వం నేడు చేపట్టే ప్రతీ పథకం కూడా ప్రజలు వ్యతిరేకిస్తూనే ఉన్నారని, రానున్న స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీపైనే మొగ్గు చూపుతారని ఎమ్మెల్సీ పప్పల చలపతి రావు అన్నారు. గురువారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యా లయంలో రాంబిల్లి, యలమంచిలి మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో చలపతిరావు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే అగ్రగామిగా ఉండాలని, అమరావతిలో రాజధాని నిర్మాణం ప్రత్యేక శ్రద్దతో చేపడితే రాజధానిని మార్పు చేయాలని అవగాహనలేని మంత్రులు నిర్ణయా లని ఖండించారు. నాయకులు, కార్యకర్తలు వైసీపీ గ్రామాలలో చేపటిన వాలంటీర్ల ఎంపికను, ప్రజా వ్యతిరేక పనులను చేపట్టినా ఎదిరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, టీడీపీ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, దూళి రంగనాయకులు, విజయ్‌బాబు, దేవీ ప్రసాద్, మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్, దిన్‌బాబు, దాడి ముసలినాయుడు, ఆడారి వెంకట్, మళ్ల కొండబాబు, రెండు మండలాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రియల్‌మి 5, 5ప్రో మొదటి క్వాడ్ కెమెరా 5 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు విడుదల

విశాఖపట్నం: చైనాకు చెందిన మొబైల్ హ్యాండ్‌సెట్స్ తయారీ కంపెనీ రియల్‌మి దేశీ మార్కెట్లో రెండు అధునాతన స్మార్ట్‌ఫోన్లను డుదలచేసింది. రియల్‌మి 5 పేరుతో విడుదలైన ఫోన్ ధర రూ.9,999 కాగా మొత్తం మూడు వేరియంట్లలో ఇది విడుదలైంది. ఆగస్టు 27 నుంచి వినియోగదారులకు అందుబాటులోకి రానున్న ఈ ఫోన్‌లో 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 6.5 అంగుళాల డిస్‌ప్లే, ముందువైపు 13 మెగాపిక్సెల్ కెమెరా వెనుకవైపు 119 డిగ్రీ 8మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ లెన్స్ కెమెరా, 12ఎంపీ మెయిన్ కెమెరా లెన్స్, 2ఎంపీ అల్ట్రా మాక్రో లెన్స్, 2 ఎంపీ పోట్రెయిట్ లెన్స్ కెమెరాలు ఉన్నాయి. రియల్‌మి 5 ప్రోసెప్టెంబరు 4 నుంచి అందుబాటులోకి రానుంది. ఇందులో 16 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా, 48ఎంపీ మెయిన్ కెమెరా లెన్స్ ఉన్నాయి.

### రాష్ట్ర సి.యం కప్ వాలీబాల్ విజేతలు విశాఖ,కృష్ణా జిల్లాలు

శ్రీకాకుళం: రాష్ట్ర సి.యం కప్ వాలీబాల్ విజేతలుగా విశాఖపట్నం, కృష్ణా జిల్లాలు నిలిచాయి. ఈ నెల 20, 21, 22 తేదీల్లో రాష్ట్ర సి.యం కప్ వాలీబాల్ టోర్నమెంటు శ్రీకాకుళంలో జరిగింది. శ్రీకాకుళంలో ఎన్.టి.ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల మైదానంలోను, రణస్థలం ఇండోర్ స్టేడియంలోను పోటీలు జరిగాయి. రాష్ట్ర స్థాయి వాలీ బాల్ ముగింపు కార్యక్రమం గురు వారం జరిగింది. రాష్ట్ర రహదారులు, భవనాలు శాఖామంత్రి ధర్మాన కృష్ణ దాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు షీల్డ్ లను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొట్టమొదటి రాష్ట్ర సి ఎం కప్ శ్రీకాకుళంలో నిర్వహించడం జరిగిందన్నారు. వాతావరణం అనుకూలంగా లేనప్పటికీ క్రీడాకారులు సహకరించారని ఆయన అభినందించారు. ప్రథమ స్థానం సాధించిన విశాఖపట్నం పురుషుల బృందానికి, కృష్ణా మహిళా బృందానికి., రన్నర్స్ గా నిలిచిన కృష్ణా పురుషుల టీమ్ కు, విశాఖపట్నం మహిళా టీమ్ కు అభినందించారు.

## నేటి నుంచి జిల్లా పరిషత్ శ్రీ కృష్ణ చైతన్యమఠంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



విశాఖపట్నం: జిల్లా పరిషత్ ప్రధాన కూడలిలో వేంచేసియున్న శ్రీ కృష్ణ చైతన్య మఠంలో ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని ఆ మఠం పీఠాధిపతి స్వామి త్రిదండి బి.ఎస్.కేశవ్ మహారాజ్ తెలిపారు. గురువారం ఉదయం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23వ తేదీ వేకువజామునుంచి రాధాకృష్ణుల వారికి వస్త్రాలు, పుష్పాలతో అలంకరించి, రాధావు విందునికి ప్రత్యేక పూజలు, నామగోత్రాలతో ఈసందర్భంగా వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామన్నారు.

హైదరాబాద్‌కు చెందిన సురభి వారి మూడు రోజులపాటు పౌరాణిక నాటకాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 23న మాయాబజార్, 24న కృష్ణలీలలు, 25న భక్త ప్రహ్లాద, లక్ష్మి నృసింహ కళ్యాణం నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ ఉత్సవాల్లో పూరి, బృందావనం నవదీపం, మాయాపురం, మధురాల నుంచి అనేకమంది సాధువు మహారాజులు, బ్రహ్మచారి సన్యాసులు హాజరై హరినామ సంకీర్తనలు, మేళతాల మంగళ వాయిద్యాలతో, అత్యంత వైభవోపేతంగా జరుగుతాయని మహారాజ్ చెప్పారు. భక్తులు యావన్మంది విచ్చేసి రాధాగోవిందుల వారి కృపాకటాక్షములతోపాటు మహా ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా కోరుచున్నాను.

## ధాన్ ఫౌండే షన్ విభిన్న ప్రతిభావంతుల వర్క్ షాప్



విశాఖపట్నం: ధాన్ ఫౌండే షన్ విశాఖపట్నం లో నగరంలో గత 21 సంవత్సరములుగా 2080 పొదుపు సంఘాల తో 29 వేల మంది మహిళలతో పనిచేస్తున్నది. ఈ సంఘాలు లో ఉన్న విభిన్న ప్రతిభావంతులు పైన కూడా పని చేసే ఉద్దేశంతో ఈ నెల 300 మంది లో సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగా వివిధ సంస్థలతో కలిసి పనిచేసే అవకాశం కోసం ఈ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ 300 సర్వేలో 163(54%) మంది పురుషులు 137(46%) మంది మహిళలు ఉన్నారు. వయసు ప్రకారం చూస్తే 15 సం,, లోపు 16%, 16-30 సం,, మధ్య మరియు 31-45మధ్య 32%, 46-60 మధ్య 14%, 61-80 సం,, మధ్య 4% వున్నారు. వీరిలో 251(84%) మందికి సదరం సర్టిఫికెట్ ఉండగా 49(16%) మందికి లేదు. వీరిలో 224(75%) మంది కి పెన్షన్ వస్తుండగా వి 25% మందికి రావడం లేదు. చదువు రీత్యా తీసుకుంటే 221(74%) మంది అసలు పాఠశాలకు వెళ్లడం లేదు. ఒకటి నుంచి ఐదో తరగతి లోపు వారు 13% మంది ఉండగా పదవ తరగతి వరకు 7% మంది ఉండగా పదవతరగతి పై బడి చదువుతున్న వాళ్ళు కేవలం 5% మంది మాత్రమే ఉన్నారు. అంగ వైకల్యం కి సంబంధించి 50% లోకోమోటార్ వున్నారు. తరువాత 18% మానసిక వైకల్యం,13% మూగ చెముడు,11% పోలియో వున్నారు. ఈ వర్క్ షాప్ కు విభిన్న ప్రతిభావంతుల డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. వేంకటేశ్వర రావు గారు ప్రజల వాణి సొసైటీ కే సుచిత్ర,రాణి చంద్రమతి హాస్పిటల్ ప్రతినిధులు నాగేశ్వరరావు మరియు యు. సి. డి విభిన్న ప్రతిభావంతుల సెక్షన్ స్పెషలిస్టు రమణ రావు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రధానంగా పొదుపు సంఘాల ద్వారా వివిధ సంస్థలతో కన్వర్జన్స్, విభిన్న ప్రతిభావంతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అందిశీచే విధంగా పని చేయడం గురించి చర్చించడం జరిగింది. వివిధ డిపార్ట్మెంట్లో పాల్గొన్న ప్రముఖులు వీరిపై పనిచేయటం ఎంతో అవసరం అన్నారు. వీరి అవసరాలను తీర్చడం కోసం ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేయడం కోసం వీరిని గ్రూపులుగా ఏర్పాటు చేయాలి అని చెప్పారు. ప్రజ్వల్ వాణి సుచిత్ర మాట్లాడుతూ వీరి పరిస్థితి చాలా దయనీయంగా వుంది,ముఖ్యంగా తల్లులు వారి జీవితం మొత్తం వీరితో వుండవలసినదే. తల్లుల కోసం మేము వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము, వారికి అవసరమైన కృత్రిమ అవయవాలను కూడా అందజేయడం జరుగుతున్నది. విభిన్న ప్రతిభావంతులు కూడా వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ధాన్ ఫౌండేషన్ సమాఖ్యల ద్వారా వీరికి ప్రతి సంవత్సరం ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నది. అదేవిధంగా వీరి తల్లులకు అవసరమైన కౌన్సిలింగ్ ఏర్పాటు కూడా చేస్తున్నది. ఇప్పుడు పూర్తిస్థాయిలో పనిచేయడం కోసం ఈ వర్క్ షాప్ ద్వారా వచ్చిన సలహాలు సూచనల మేరకు భవిష్యత్తులో పని చేయడం జరుగుతుందని తెలిపారు. సమాఖ్య నాయకులు గౌరి, వేంకట లక్ష్మి, ఉషారాణి, పాపమ్మ, దివ్యాంగులు , ధాన్ ఫౌండేషన్ సిబ్బంది రాంకుమార్, ధనలక్ష్మి, మురళీకృష్ణ, నరసింహ, సుభాషిని, రజని,కొండమ్మ పాల్గొన్నారు.

## నక్కా రాజశేఖర్‌కు ఎస్సీ ఎస్టీ కమిషన్‌లో స్థానం...!



కాకినాడ: రాష్ట్ర మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, బహుజన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తూర్పుగోదావరిజిల్లా కాకినాడ వాసి నక్కా రాజశేఖర్ ప్రసాద్‌కు రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్‌లో స్థానం కల్పిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తుంది. రాజశేఖర్ పీఆర్ కళాశాలలో సీనియర్ సహాయకునిగా పనిచేస్తున్నారు.ఈయన దళిత ,పీడితవర్గాల సమస్యల పరిష్కారానికి గత 5సంIIలుగా విశేషకృషి చేస్తూ జిల్లా అధికారుల మన్ననలు పొందారు.అలాగే బహుజన సమస్యలపై స్పందించే రాజశేఖర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహనరెడ్డి వద్ద మంచి గుర్తింపు కలిగిన నాయకుడు.దళిత ఉద్యోగ కార్మిక ,ప్రజల సమస్యలపైఅవిరళ కృషి చేస్తున్న రాజశేఖర్‌కు ఎస్సీఎస్టీ కమీషన్‌లో స్థానం కల్పించాలని పలువరు దళిత ,సామాజిక వర్గాల వినతి మేరకు ప్రభుత్వ రాజశేఖర్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం.ం రాజశేఖర్ ఉద్యోగం చేస్తూ అనేక ఉద్యమాలలోకీలక పాత్ర పోషించారు. ఈసందర్భంగా ఆయనకు డా.బిఆర్.అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా2017లో అందు కున్నారు. రాజశేఖర్‌కు రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్‌లో స్థానంకల్పించేందుకు పరిశీలించడంతో దళిత సంఘాలుహర్షం వక్తం చేస్తున్నాయి.దళిత బావజాలం కల్గిన రాజశేఖర్‌కు కమీషన్‌లో స్థానం కల్పిస్తే దళితులకు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







## ఏసీబీకి చిక్కాడు చిక్కాల



అన్నవరం: తూర్పు గోదావరి జిల్లా అన్నవరం రత్నగిరి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చిక్కాల సాయిబాబు లంచం తీసుకొంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. రాజమహేంద్రవరం ఏసిబి డి.ఎస్పీ. తిలక్ ఆధ్వర్యంలో సీఐలు వలవేసి రూ. 5000లు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పెద్ద శంకర్ల పూడి గ్రామానికి చెందిన గాడి వరప్రసాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గల దేవస్థానానికి చెందిన భూమిలో రూ.9.5 లక్షలు విలువగల షెడ్డును 2016 లో నిర్మించడం జరిగింది. పని పూర్తయిన తదుపరి గుత్తేదారు సెక్యూరిటీ డిపాజిట్ చేసిన రూ.43 వేలు తిరిగి ఇప్పించాలని పలు సందర్భాల్లో సీనియర్ అసిస్టెంట్ సాయిబాబును కోరగా తనకు రూ5వేలు ఇస్తేనేగానీ సెక్యూరిటీ డిపాజిట్ తిరిగి ఇచ్చేది లేదని డిమాండ్ చేయడం జరిగింది. గత్యంతరం లేని పరిస్థితిలో ఏసీబీ అధికారులను బాదితుగు రెండు రోజుల క్రితం ఆశ్రయించగా ఏసీబీ అధికారులు ఇచ్చిన సూచనల ప్రకారం సీనియర్ అసిస్టెంట్ డిమాండ్ చేసిన మేరకు రూ.5వేలు అందిస్తుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తిలక్ తెలిపారు. ఈ మేరకు చిక్కాల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## శ్రీ శారదా విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ శారదా విద్యాలయంలో గురువారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ముందుగా కృష్ణుడు వేషాదరణ అలంకరించిన విద్యార్థులతో కోలాటం,తదితర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉట్ల ఉత్సవము నిర్వహించారు. విద్యార్థులు శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారనలో అక్కడ ఉన్నవారిని ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ వర్మ,ప్రిన్సిపాల్ బొనగిరి.శ్రీనివాస్.పిఈటి. సురేష్ మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## "ఎన్.పి.టి.ఇ.ఎల్ మూక్స్ కోర్సులలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ





గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఐ.ఐ.టి మద్రాస్ వారు (2019 జనవరి-ఏప్రిల్) నిర్వహించిన అఖిలభారత స్వయం ఎన్.పి.టి.ఇ.ఎల్ మూక్స్ కోర్సుల లో విశేష ప్రతిభ కనబరిచి రేటింగ్ తో జాతీయ స్థాయి 39వ ర్యాంక్ సాధించిన విషయం విదితమే,అందు విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి కార్యక్రమం లో అవార్డులు అందజేసినట్లు క్యాంపస్ డైరెక్టర్ మరియు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎమ్.శ్రీనివాసరెడ్డి తెలియజేసారు. ఎన్.పి.టి.ఇ.ఎల్ పరీక్షలలో విశేష ప్రతిభ కనబరిచిన టాపర్లు 15, ఎలైట్ గోల్డ్ 30, ఎలైట్ సిల్వర్ 22,ఎలైట్ 220మంది విద్యార్థులకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎమ్.శ్రీనివాసరెడ్డి విద్యార్థుల కు ప్రశంసాపత్రం, నగదు పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్స్ డా.వి.శ్రీనివాస రావు, డా.ఎస్.రామశ్రీ, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్ వివిధ విభాగాధిపతులు,గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నరకం చూపిస్తున్న స్మార్ట్ రోడ్లు ...

- రాళ్ళ రహదారితో నరకయాతన
- గాయాలపాలు అవుతున్న వాహనదారులు
- అధికారుల నిర్లక్షానికి నిలవుటద్దం



కాకినాడ: పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా కాకినాడ స్మార్ట్ సిటీ రోడ్లు మారుతున్నాయి.గుత్తేదారు నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం, కార్పొరేటర్‌ల చూసి చూడని తత్వం.....వెరసి రోడ్ల పై ప్రభావం చూపిస్తోంది. ఒక ప్రాంతంలో రోడ్లు వేయడానికి కనీసం మూడు నాలుగు నెలలు నిర్లక్ష్యంలో..... ఉంచిన తర్వాత .... గుత్తేదారులు రోడ్లు వేస్తున్నట్లు తెలుస్తోంది. నిధులు లేకపోవడమా లేదా విడుదల చేయకపోవడం తో నే ఇదంతా జరుగుతుందంటే అంటే హాస్యాస్పదమే. ఎందుకంటే స్మార్ట్ సిటీలో ముందుగా ఇచ్చే ప్రాధాన్యత రహదారుల కే . స్మార్ట్ సిటీ లో పలు రహదారులు పూర్తి నిర్మాణానికి నోచుకోక ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. కొన్ని వెనుకబడిన డివిజన్లలో మరీ నిర్లక్ష్యంగా ఉంటోంది.మరి కొన్ని డివిజన్‌ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రోడ్ల నిర్మాణానికి కి కంకర రాళ్లను వెదజల్లి... వదిలేసిన ప్రాంతాలు ప్రతి చోటా తారసపడుతున్నాయి. ప్రయాణికులకు, వాహనదారులకు రాళ్లు పైకి ఎగురుతూ....ఇటు వాహనదారులకు అటు సమీప గృహాలకు రాళ్లు విసిరివేయబడటం పలు సార్లు గాయపడటం సంభ విస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఉంటున్న కార్పొరేటర్లు కళ్ళు మూసుకుని నివసిస్తున్నట్లు, రహదారులు బాగోగులు వారికి పట్టనట్లు వ్యవహ రిస్తున్నట్లు స్పష్టమవుతోందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. కాకినాడలో ఉన్న ప్రధాన రహదారులను చక్కగా నిర్మించి ఆనక అటు ఇటూ పెద్దపెద్ద గోతులు తవ్వుతూ వాటిని బెర్మలు నిర్మించకుండా వదిలేయడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. కాకినాడ పదవ డివిజన్‌లోని దుమ్ములపేట తారక రామ్ నగర్ రోడ్డు పూర్తి నిర్లక్ష్యానికి గురి అయిందని అని చెప్పవచ్చు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించి నిర్మాణం మధ్యలో ఆగిపోయినప్పటికీ ఇంతవరకు కాంట్రాక్టర్లను....కార్పొరేటర్లు ప్రశ్నించిన దాఖలాలు లేవు. అధికారులు సైతం ఈవిషయంలో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. మెయిన్ రోడ్డు, సినిమా రోడ్డు, రంగయ్య నాయుడు వీధి ,వార్ఫ్‌రోడ్డు వంటి...ప్రధానంగా భారీ వాహనాలు సైతం పయనించే రోడ్లు లు అటు ఇటు గోతులు తవ్వడం వల్ల నిత్యం ట్రాఫిక్ జామ్ గురవుతున్నాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది .ప్రధాన రహదారుల కాకుండా మారుమూల ప్రాంతాల్లో నిర్మించిన సిసి రోడ్లు సైతం నిర్మించినా అటూఇటూ రెండు అడుగుల మేర బెర్మలు ....లేక వాహనాలు ఎదురెదురుగా నిలిచిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యుత్ నగర్,ఎస్ అచ్చితపురం, ప్రకాశం కాన్వెంట్ రోడ్డు వంటి ప్రాంతాలలో సి సి రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ డ్రైనేజీ నిర్మాణం లేక కొన్ని ప్రాంతాలు బెర్మలు నిర్మించక కొన్ని ప్రాంతాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. వాహనాలు అదుపుతప్పి సి సి రోడ్ల అంచున పడడం....ఆవాహనం తీయడానికి నానా తిప్పలు పడడం నిత్యం జరుగుతోంది. రోడ్డు నిర్మాణం చేసి బెర్మలు వదిలేసి ప్రజలకు ప్రమాదాల రుచి చూపించడంలో గుత్తేదారులు విజయం సాధిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.ఏవిధంగా చూసినా స్మార్ట్ నిర్మాణాలు పూర్తిగా నిర్లక్ష్యపు నీడలో కొనసాగుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. ఇంటి పనులను అడ్వాన్సు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ ....తమ డివిజన్లలోని స్మార్ట్ రోడ్లు నిర్మించడంలో కార్పొరేటర్లు, అధికారులు పూర్తిగా శ్రద్ధ చూపడం లేదని ప్రజలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. తాము చేసిన విజ్ఞప్తులు బుట్టదాఖలు అవుతున్న ఏమో నన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే తమ పరిస్థితులు మరింత దుర్భరం అవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నరకం చూస్తున్నాం

రహదారిపై కంకర రాయి వేసి వదిలేయడంతో ఆదారిలో ప్రయాణం నరకంగా మారిందని చోడిపల్లి సతీష్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈదారిలో వాహనాలు వెళ్ళినప్పుడు రాళ్ళు ఎగిరిపడి తగలడం,వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారన్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి రహదారి నిర్మాణాన్నిచేపట్టి ప్రమాదాలకు గురికాకుండా కాపాడాలని సతీష్‌కోరుతున్నారు.

# ఏపీ రాజకీయ పరిస్థితులపై చర్చ

**ఏపీకి పీసీసీ అధ్యక్షుడిని నియమించండి**

**ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

**ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాతో పేడాడ రమణికుమారి భేటీ**





న్యూఢిల్లీః ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులపై, ఏపీ పీసీసీ నియామకం మరియు రాష్ట్ర స్థాయిలో పార్టీ అనుబంధ సంఘాల బలో పేతంపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి వివరించారు. న్యూఢిల్లీ వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రాల మహిళా అధ్యక్షుల సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి పేడాడ రమణి కుమారి హాజరయ్యారు.

ఈ వేదికలో భవిష్యత్ కార్యాచరణ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకోవు విధివిధానాలను చర్చించుకున్నారు. రెండో రోజైన గురువారం రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలలో భాగంగా ఆ మహనీయునికి శ్రద్ధాంజలి ఘటించి దేశానికి రాజీవ్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

అనంతరం ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో భేటీ అయిన పేడాడ రమణి కుమారి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీల వ్యవహార శైలి గురించి సుదీర్ఘంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల మహిళా అధ్యక్షులు పాల్గొన్నారు.

## స్టాక్ మార్కెట్‌కు ప్యాకేజ్ షాక్

ముంబై : ఆర్థిక ఉద్దీపన ప్యాకేజ్‌పై ప్రభుత్వం నుంచి స్పష్టత కొరవడటంతో స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీగా పతనమయ్యాయి. మదుపు దారులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో రియల్టీ, మెటల్, ఆటో, పీఎస్‌యూ షేర్లు భారీగా నష్టపోయాయి. మార్కెట్‌లోకి మళ్లే విదేశీ పెట్టుబడులపై బడ్జెట్‌లో పొందుపరిచిన పన్ను ప్రతిపాదనలపైనా కేంద్రం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం, ఆర్థిక వ్యవస్థలో ఉత్తేజం నింపే ఉద్దీపన ప్యాకేజ్‌పై సైతం ఎలాంటి కదలికా లేకపోవడం మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది.

177 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ 10,741 పాయింట్ల వద్ద క్లోజయింది. ఇక యస్ బ్యాంక్, వేదాంత, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ తదితర షేర్లు నష్టపోగా, టీసీఎస్, హెసీఎల్ టెక్ షేర్లు లాభపడ్డాయి.

## వరుణ్ నెక్సాలో సరికొత్త

# ఎక్స్‌ఎల్ 6 ఆవిష్కరణ



విశాఖ సిటీః చిన్న కార్ల విభాగంలో తిరుగులేని మారుతి సుజుకి, పెద్ద కార్లతోనూ దుమ్మురేపేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా బహుళ వినియోగ వాహనం (ఎంపివీ) ఎక్స్‌ఎల్6 కారును నగరంలోని వరుణ్ నెక్సా దసపల్లా హిల్స్ షోరూంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, చీఫ్ జనరల్ మేనేజర్ చింతల ఆనంద్ ఆవిష్కరించారు. మొదటి వాహనం డెలివరీని డిఎన్‌టివివి రాజుకు అందించారు.

సరికొత్త ఎక్స్‌ఎల్ 6 మోడల్, 5 స్పీడ్ మాన్యువల్, 4 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. మాన్యువల్ వేరియంట్ల ధర వరుసగా రూ. 9.80 లక్షలు, రూ. 10.36 లక్షలుగా నిర్ణయించారు. ఇక ఆటోమేటిక్ వెర్షన్ ధరలు రూ.10.90 లక్షలు, 11.46 లక్షలుగా ఉన్నాయి. ఆరు సీట్లు కలిగిన ఈ కారులో రెండో వరుసలో కెప్టెన్ సీట్లు ఉంటాయి. కొత్త మోడల్ 1.5 లీటర్ పెట్రోల్ పవర్ ట్రైన్‌లో లభిస్తుంది. స్మార్ట్ హైబ్రిడ్ వ్యవస్థతో లిథియం అయాన్ బ్యాటరీ అనుసంధానించారు.

ఈ కార్యక్రమంలో మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్, టెరిటరీ సేల్స్ మేనేజర్ నెక్సా శ్రీ అమన్ మల్హోత్రా, వరుణ్ నెక్సా డైరెక్టర్ డి.కె. రాజు, వరుణ్ నెక్సా బిజినెస్ హెడ్ శ్రీకాంత్ , సిబ్బంది మరియు వినియోగదార్లు పాల్గొన్నారు.



**జాతీయ మీడియా, అంతరాష్ట్ర వ్యవహారాలు రాష్ట్ర ప్రభుత్వ సలహా దారునిగా సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్‌ని నియమించిన ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఉన్నంత వరకు ఈ పదవిలో అమర్ ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్న ప్రభుత్వం**

# పోలవరంపై టీడీపీ హడావుడి ఎందుకు

**జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్**



నెల్లూరు : పోలవరం ప్రాజెక్ట్ ఆపేస్తున్నట్లు టీడీపీ హడావుడి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం టెండర్ రద్దుపై హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించడంపై ఆయన గురువారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ.. పనుల విషయంలో యధావిధిగా రివర్స్ టెండిరింగ్‌కు వెళ్లవచ్చని, రివర్స్ టెండరింగ్ ద్వారా అవినీతి బయటకు వస్తాయని చంద్రబాబకు భయం పట్టుకుందని అన్నారు. ఏది ఏమైనా కోర్టు తీర్పును గౌరవిస్తామని...ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇక వరదల్లో ఒక్క తప్పు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. వరదలను కూడా టీడీపీ రాజకీయం చేస్తోందని, వరదల్లో ఒక్క గండి పడలేదని, ప్రాణ నష్టం జరగకుండా చూసుకున్నామని అనిల్ కుమార్ పేర్కొన్నారు. పోలవరంపై మొదటి నుంచి తమ విధానం ఒకటేనని, అవినీతిని వెలికి తీసి ప్రజా ధనాన్ని కాడటమే అని అన్నారు.

# 24, 25 తేదీలలో ఆర్థోడాంటిక్స్ జాతీయ సమ్మేళనం

**గీతం వేదికగా పి.జి విద్యార్థులకు పునశ్చరణ**

సాగర్‌నగర్ః దంత వైద్య రంగంలో వంకరపళ్ళు, దవడలలో లోపాలు, దంతాల అమరిక సమస్యల వంటి వాటికి చికిత్సను అందించే ఆర్థోడాంటిక్స్ దంత వైద్య నిపుణుల జాతీయ స్థాయి పునశ్చరణ శిక్షణ తరగతులు ఆగష్టు 24, 25 తేదీలలో నిర్వహిస్తున్నట్లు గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధర ప్రసాద్ తెలిపారు.

ఇండియన్ ఆర్థోడాంటిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పునశ్చరణ తరగతులకు దేశంలో పేరొందిన ఆర్థోడాంటిక్స్ వైద్యనిపుణులు హాజరయి పి.జి. వైద్య విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఆర్థోడాంటిక్స్ ఎథిక్స్, ఆర్ట్ ఆఫ్ సైంటిఫక్ రీడింగ్ అండ్ రైటింగ్, ఆర్థోడాంటిక్స్ రికార్డ్స్, క్లీనికల్ ఫొటోగ్రఫీ, డేటా మైనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై అవగాహన కలిగిస్తామన్నారు. ఇండియాన్ ఆర్థోడాంటిక్స్ సొసైటీ అకాడిమిక్ కౌన్సిల్ ఛైర్మన్ సహ పలువురు నిపుణుల ప్రసంగాలు ఉంటాయన్నారు

## రికార్డు కనిష్టానికి రూపాయి




ముంబై: దేశీయ కరెన్సీ రూపాయి బలహీనత కొనసాగుతోంది. డాలరు మారకంలో ఆరంభంలోనే 17పైసలు నష్టపోయిన రూపాయి మిడ్ సెషన్ తరువాత ఈ ఏడాదిలో అత్యంత కనిష్టాన్ని నమోదు చేసింది. 37 పైసలు నష్టపోయి 71.92 స్థాయికి చేరింది. ప్రస్తుతం 71.97 వద్ద కొనసాగుతూ రూపాయి 72 స్థాయి దిశగా కదులుతోంది. ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలరు బలం, చములు ధరల క్షీణత, దేశీయ ఈక్విటీ మార్కెట్ల పతనం రూపాయ రికార్డు పతనానికి కారణమని ట్రేడరు చెబుతున్నారు. అటు దేశీయ స్టాక్‌మార్కెట్లు 440 పాయింట్లకు పైగా కుదేలయ్యాయి. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ షేర్లలో అమ్మకాలుకొనసాగుతున్నాయి.

## విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై హైకోర్టులో విచారణ

అమరావతి: విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై హైకోర్టులో విచారణ జరిగింది. గత ప్రభుత్వం చేసుకున్న పీపీఏలను పునఃసమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ధరలు తగ్గిచాలంటూ ప్రభుత్వం కోరింది. దీంతో ప్రభుత్వ నిర్ణయంపై పవన, సౌర విద్యుత్ సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. 4 వారాలకు ముందు ప్రభుత్వ పునఃసమీక్షపై హైకోర్టు స్టే ఇచ్చింది. కోర్టులో ఇవాళ పూర్తికాని వాదనలు, కోర్టు సమయం ముగియడంతో తదుపరి విచారణ ఈ నెల 28కి వాయిదా వేసింది. ఈనెల 28న మరోసారి హైకోర్టు న్యాయమూర్తి వాదనలు విననున్నారు.

# నేనైతే వారినే ఎంపిక చేస్తా



న్యూఢిల్లీ: వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలంటే సీనియర్ ఆటగాళ్లతోనే బరిలోకి దిగాలని భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. ఆరుగురు స్పెషలిస్టు బ్యాట్స్‌మెన్‌తో మ్యాచ్‌కు సిద్ధం కావాలా.. లేక వికెట్ కీపర్‌తో కలుపుకుని ఐదుగురు బ్యాట్స్‌మెన్‌తో పోరుకు వెళ్లాలా అనే దానిపై కోహ్లి గ్యాంగ్ కసరత్తులు చేస్తోంది. ఆరుగురు స్పెషలిస్టు బ్యాట్స్‌మెన్‌తో తుది జట్టును సిద్ధం చేస్తే, ఒక స్పెషలిస్టు స్పిన్నర్‌కు ఉద్వాసన తప్పదు. అప్పుడు ఆరో బ్యాట్‌మన్‌గా రోహిత్ శర్మకు కానీ హనుమ విహారి కానీ ఎంపిక అవుతారు. అదే సమయంలో స్పిన్నర్‌గా రవి చంద్రన్ అశ్విన్‌కు కానీ కుల్దీప్ యాదవ్‌కు కానీ తుది జట్టులో చోటు దక్కుతుంది. ఒకవేళ ఐదుగురు స్పెషలిస్టు బౌలర్లతో పోరుకు సిద్ధమైనా అప్పుడు నలుగురు పేసర్లను జట్టులోకి తీసుకునే అవకాశమే ఎక్కువ.

ఈ నేపథ్యంలో సెహ్వాగ్ స్పందిస్తూ నేనైతే ఆరో బ్యాట్స్‌మన్‌గా రోహిత్ శర్మనే ఎంపిక చేస్తా. హనుమ విహారి కంటే రోహిత్ మంచి బ్యాట్స్‌మన్. నిలకడతో పాటు అవసరమైన సందర్భంలో భారీ షాట్లు కొట్టగలడు. టీమిండియా గతంలో ఆడిన టెస్టు సిరీస్‌ల్లో హనుమ విహారి ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయడంతో పాటు కొన్ని ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. నన్ను అడిగితే విహారి కంటే రోహిత్ శర్మనే సరైనవాడు అని సెహ్వాగ్ పేర్కొన్నాడు.

ఇక స్పెషలిస్టు స్పిన్నర్ విషయానికి వచ్చేసరికి చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ కంటే రవి చంద్రన్ అశ్వినే ఉత్తమం అని సెహ్వాగ్ తేల్చిచెప్పాడు. మనకున్న అత్యుత్తమ టెస్టు స్పిన్నర్ అశ్విన్. అందులో సందేహం లేదు. టెస్టు క్రికెట్‌లో హర్భజన్ సింగ్ 417 వికెట్ల రికార్డును అశ్విన్ త్వరలోనే బ్రేక్ చేస్తాడు. విండీస్‌లో వికెట్ భారత్ తరహాలోనే ఉండే అవకాశం ఎక్కువగా ఉండటంతో అశ్విన్‌ను తీసుకుంటేనే ఉత్తమం అని సెహ్వాగ్ తెలిపాడు. అయితే చివరగా ఐదుగురు స్పెషలిస్టు బౌలర్లతో బరిలోకి దిగితేనే మంచిదనే అభిప్రాయం వ్యక్తం చేశాడు సెహ్వాగ్. విండీస్‌ను రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆలౌట్ చేయాలంటే ఐదుగురు స్పెషలిస్టు బౌలర్లు ఉండాలన్నాడు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో కుంకుమపూజలు, హోమములు



బురుజుపేటః ఉత్తరాంధ్ర ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, సౌభాగ్య ప్రదాయిని అయిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం పూజలలో 184 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. పోస్టలు ద్వారా రుసుము చెల్లించి 36 మంది భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తి శ్రద్ధలతో శ్రీచక్ర కుంకుమ పూజ, హోమము నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదము, కుంకుమ వితరణ చేశారు. పై కార్యక్రమములలో సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, పర్యవేక్షకులు ఏ. త్రిమూర్తులు, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com